నేటి కందం- నేటికి అందం

నెమ్మదిగ హింస రేగగ
నెమ్మనమున కలత చెంది నిశ్చలమతియై
క్రమ్ము సహాయనిరాకర
ణమ్మును మహితాత్ము డాపినాడీ వేళన్ !!

(12-2-1922 గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఆపివేసిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

చురక

శాసనాలు చేసేందుకు
చట్ట సభల ప్రవేశం
దేశంలో అవుతున్నది
దోషులకు ఆవాసం
సుప్రీంకోర్టు చూసి చూసి
చేసే నేడు ఆక్షేపణ
ఎటు చూసిన వాళ్లే కదా
ఎందుకింకా నిరూపణ

-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 12-2-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:148 పేజీలు:6 వెల: రూ.1/-

భయం వీడితేనే అభివృద్ధి ..

-కృత్రిమ మేధాతో ఎన్నో లాభాలు: ప్రధాని మోడీ

-ఉద్యోగాలు పోతాయనే అపోహ మాత్రమే
-నైపుణ్యం పెంచుకుంటే తిరుగులేని అధిపత్యం
-కొత్త సాంకేతికకు అన్ని దేశాలు ప్రోత్సా హించాలి
-ఫ్రాన్స్ ఎఐ సమ్మిట్ ప్రధాని మోడీ ఉద్ఘాటన ..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:కృత్రిమ మేధా(ఏఐ) వల్ల ఉద్యోగాలు పోతాయనే భయాలు విడనాడాలని ప్రధాని మోడీ పిలుపు ఇచ్చారు.. భయం వీడితేనే మనం మరింత ముందుకు వెళ్లగలమని చెప్పారు.. ఫ్రాన్స్‌లో నేడు జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో ప్రధాని మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత అభివృద్ధి చెందుతున్న స్వభావాన్ని , దాని బహుళ ప్రయోజనాలను పొందేందుకు జాతీయ ప్రభుత్వాల సమిష్టి గా పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజాస్వామ్యీకరించడం , అటువంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అవసరమని పేర్కొన్నారు..

ఏఐ పరిజ్ఞానంతో వచ్చే వ్యత్యాసంపై జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. "ఏఐ వల్ల మనం చేసే అన్ని పనుల్లో మార్పులు వస్తాయి. సాంకేతికత వల్ల ఉద్యోగాలు పోతాయనేది వదంతే. ఉద్యోగాల్లో నైపుణ్యం పెంచుకునే వారికే ఉన్నతావకాశాలుంటాయి. డిజిటల్ మార్కెట్, వాణిజ్యం దిశగా భారత్ ముందకెళ్తుందని అన్నారు. ఎఐ అపూర్వమైన స్థాయిలో, వేగంతో అభివృద్ధి చెందుతోందన్నారు. కొత్త ఆవిష్కరణను ప్రోత్సహించడం వల్ల ప్రపంచం మరిన్ని ప్రయోజనాల పొందుతుందని అభిప్రాయపడ్డారు.. అందుకు కొత్త సాంకేతికకు అన్ని దేశాలు సరైన ప్రోత్సాహం ఇవ్వాలని పిలుపు ఇచ్చారు.

పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. "పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారు దేశసేవకే అంకితమైన దార్శనికుడు. సమాజం లోని అట్టడుగు స్థాయి వ్యక్తి అభ్యుదయం కోసం శ్రమించాలన్న ఆయన ఆదర్శం, బలమైన దేశంగా ఎదిగేందుకు మనం చేస్తున్న కృషికి స్ఫూర్తిని అందిస్తూనే ఉంది" అని శ్రీ మోదీ అన్నారు.

"పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నాను. పండిట్ జీ దేశసేవకే అంకితమైన దార్శనిక తత్వవేత్త. సమాజంలోని అట్టడుగు స్థాయి వ్యక్తి అభ్యున్నతి కోసం సైతం పని చేయాలన్న ఆయన ఆదర్శం, శక్తిమంతమైన దేశంగా అవతరించాలన్న మన కృషికి బలాన్నిస్తోంది. ఆయన త్యాగం, ఆశయాలూ.. ప్రగతి, ఐకమత్య కోసం మనం చేసే ప్రయత్నాలకు మార్గ దర్శనం చేస్తున్నాయి" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డితో మందకృష్ణ మాదిగ భేటి

-వర్గీకరణపై ఇరువురు చర్చ
-జస్టీస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికపై అభ్యంతరాలు
-ఆ లోపాలు సవరించాలని మంద సూచన
-అధికారులతో చర్చిస్తామన్న రేవంత్
-వర్గీకరణ ద్వారా అందరికీ న్యాయం చేస్తామంటూ భరోసా..

హైదరాబాద్, ఫిబ్రవరి 11:ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇవాళ సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలులో భాగంగా విద్య, ఉద్యోగాల్లో 3 గ్రూపులుగా వర్గీకరించబడిన ఎస్సీ ఉపకులాల రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన నివేదికపై ఈ సందర్భంగా చర్చించారు. నివేదికపై మంద కృష్ణ తన అభ్యంతరాలను రేవంత్ రెడ్డికి వివరించారు.

ఎస్సీ రిజర్వేషన్ కు అనుకూలంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సానుకూలంగా ఉన్నామని.. అయితే జస్టీస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికలో ఉన్న లోపాల వల్ల మాదిగలు, మరికొన్ని ఉపకులాల హక్కులు, వాటా, అస్తిత్వం, భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని మందకృష్ణ తెలిపారు. ఆయా సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ముందు పలు సూచనలు, ప్రతిపాదనలు పెట్టారు.

దీనిపై మరోసారి చర్చించాలని నిర్ణయించినట్లు సమాచారం.

మందకృష్ణ మాదిగ వెలిబుచ్చిన అభిప్రాయాలపై ఉన్నతాధికారులతో చర్చిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. వర్గీకరణ వల్ల ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు.

ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కే.కేశవరావు, సీఎం సలహాదారు వేంరెడ్డి నరేందర్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ నమా వలు దళిత సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

అమ్మవారి సన్నిధిలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

బాసర, ఫిబ్రవరి 11: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని మంగళవారం త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డితో ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి హారతినిచ్చి ఆశీర్వదించారు. ఆలయ ఆశీర్వచన మండపంలో గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి, చైర్మన్ శరత్ పాటక్ శాలువాతో సత్కరించి అమ్మవారి జ్ఞాపికను ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ కు అమ్మవారి ఆలయ విశిష్టతను వివరించారు.

బ్రహ్మీ తీర్థ ఉత్సవంలో పాల్గొన్న గవర్నర్..

ప్రతి సంవత్సరం మాఘమాసంలో నైమి శరణ్య యాగంలో నిర్వహించే బ్రహ్మీ తీర్థ ఉత్సవంలో త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈసందర్భంగా నైమిశరణ్య యాగశాల నిర్వాహకులు గవర్నర్ ను ఘనంగా సత్కరించారు.

బీజేపీ కార్యకర్త ఇంట్లో గవర్నర్ అల్పాహారం..

భారతీయ జనతా పార్టీ కార్యకర్త, మాజీ సర్పంచ్ పి శైలజా సతీశ్వర్ రావు ఇంట్లో త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రాసేనారెడ్డి అల్పాహారం తీసుకున్నారు. ఈసందర్భంగా మండల బీజేపీ నాయకులు గవర్నర్ నల్లు ఇంద్ర సేనారెడ్డిని ఆత్మీయంగా సత్కరించారు.

రోజులపాటు మరింత పెరగనున్న ఎండల తీవ్రత

-హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

అమరావతి, ఫిబ్రవరి 11:తెలంగాణలో మూడు రోజులపాటు ఎండల తీవ్రత మరింత పెరగనుంది. ఈమేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సాధారణం కన్నా రెండు నుంచి నాలుగు డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతాయని పేర్కొంది.

ఖమ్మం, భద్రాచలంతో పాటు ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ లాంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని తెలిపింది. మెదక్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

కాగా ఈరోజు (సోమవారం) రాష్ట్రంలో అత్యధికంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని చెప్పారు. రానున్న మూడు రోజుల పాటు తూర్పు, ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు నాలుగు డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు.

తూర్పు, పశ్చిమ కోళ్లకు కొత్త కష్టం.. బర్డ్ ఫ్లూతో వేలాది కోళ్లు మరణం...

-గత 15 రోజులుగా అనూహ్యంగా మరణాలు
-ఇప్పటికే 20వేల కోళ్లకు పైగా మృతి
-వివిధ పౌల్ట్రీలలో కోళ్లకు అస్వస్థత
-ల్యాబ్ టెస్ట్ లో బర్డ్ ఫ్లూ గా నిర్ధారణ
-అప్రమత్తమైన ప్రభుత్వం..
-వ్యాధి సోకిన కోళ్లను చంపిపూడ్చివేయాలని అదేశం
-ప్రతి కోడికి రూ.90 నష్ట పరిహారం
-రెండు వారాల పాటు చికెన్ కు దూరంగా ఉండాలని సూచలన

అమరావతి, ఫిబ్రవరి 11: ఆంధ్రప్రదేశ్‌లోని కోళ్లకు కొత్త కష్టం వచ్చింది.. గత 15 రోజులుగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని వివిధ పౌల్ట్రీలలో కోళ్లు అనూహ్యంగా మరణిస్తున్నాయి..ఇప్పటికే 20 వేలకు పైగా కోళ్ల మృత్యువాత పడ్డాయి.. ఇక రెండు ప్రాంతాల్లో కోళ్ల మరణాలకు బర్డ్ ఫ్లూ వైరస్ కారణమని ల్యాబ్ టెస్ట్‌లలో నిర్ధారణ యింది. 15 రోజులుగా వణికిస్తున్న వైరస్ ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా అని భోపాల్‌లోని యానిమల్ డిసీజెస్ ల్యాబ్ తేల్చింది.

పశ్చిమగోదావరి జిల్లా తణుకు, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, భీమడోలు, కొల్లేరు సమీప ప్రాంతాల్లో గత వారం పెద్ద సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. కాకినాడ, ఏలూరు పశుసంవర్ధకశాఖ అధికారులు చనిపోయిన కోళ్ల నుంచి రక్తనమూనాలు తీసి భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపారు. తణుకు మండలం వేల్పూరు, పెరవలి మండలం కానూరు గ్రామాల్లో చనిపోయిన కోళ్లకు హెచ్5ఎన్1 పాజిటివ్‌గా పరీక్షల్లో నిర్ధారణ అయింది.

తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామ పౌల్ట్రీల్లో సేకరించిన శాంపిల్స్‌లో బర్డ్ ఫ్లూ పాజిటివ్ వచ్చినట్లు పూణే ల్యాబ్‌లో నిర్ధారణ అయిందని జిల్లా అధికారులు వెల్లడించారు. ల్యాబ్ రిపోర్ట్ రావడంతో రాజమండ్రి కలెక్టరేట్‌లో అత్యవసర సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ ప్రశాంతి. కానూరు గ్రామం పరిధిలో ఒక కిలోమీటర్ రెడ్ జోన్, పది కిలోమీటర్లు సర్వైలెన్స్ జోన్‌గా ప్రకటించి.. ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. దీనిపై పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈ ప్రాంతాల పరిధిలో 144, 133 సెక్షన్ అమలు చేస్తున్నారు.

ఇక బర్డ్ ఫ్లూగా తేలిన రెండు ప్రాంతాల్లోని కోళ్లను, గుడ్లను పూడ్చిపెట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చారు. పూడ్చిపెట్టే ఒక్కో కోడికి రూ.90 చొప్పున పరిహారం అందిస్తామన్నారు. కొల్లేరు సరస్సుకు వలస పక్షులు ఎక్కువగా రావడం వల్ల వాటి ద్వారా కోళ్లకు వైరస్ వ్యాపించి ఉంటుందని పశువైద్యులు భావిస్తున్నారు. ఫౌల్ట్రీ యజమానులు జీవభద్రతా చర్యలు పాటించకపోవడం, చనిపోయిన కోళ్లను శాస్త్రీయంగా ఖననం చేయకపోవడం కూడా వ్యాధి విస్తరణకు కారణంగా చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు 32 నుంచి 34 డిగ్రీల మధ్య ఉంటే ఈ వైరస్ బ్రతకలేదని? ప్రస్తుతం రాష్ట్రంలోని అధికశాతం ప్రాంతాల్లో 34 డిగ్రీల పైనే నమోదవుతుంది.

ఇక .ప్రజలు కొన్ని రోజులు పాటు చికెన్ తినడం తగ్గించాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి హెచ్చరికలు జారీ చేశారు. ఏవైనా అనుమానాలు ఉంటే రాజమండ్రి కలెక్టరేట్ లో కమెండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ తో 9542908025 ను సంప్రదించాలని కోరారు.అలాగే చికెన్ తినొద్దని ఏపీ సర్కార్ హెచ్చరికలు జారీ చేసింది. బర్డ్‌ఫ్లూ అంటువ్యాధి .. ఇది మనుషులకూ వ్యాపించవచ్చు. కాబట్టి అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్‌నాయుడు సూచించారు. ఇక వైరస్ సోకని కోడి మాంసాన్ని, గుడ్లను బాగా ఉడికించి తినాలన్నారు. కోడిమాంసం, గుడ్లను మనం 100 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉడికిస్తాం. అప్పుడు ఎలాంటి వైరస్ ప్రభావం ఉండదని చెప్పారు. సరిగ్గా ఉడికించకుండా నిర్లక్ష్యం చేసి తింటే.. ప్రమాదం కొని తెచ్చుకున్నట్లే అని హెచ్చరించారు. రెండు వారాల పాటు ఈ ప్రాంతాలలోని ప్రజను చికెన్ కు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

మహాకుంభమేళా నుంచి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం

-తెలంగాణలోని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో నాచారానికి చెందిన భక్తులు ఏడుగురు మృతి

భోపాల్ ఫిబ్రవరి 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మహాకుంభమేళా నుంచి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై ఏడుగురు మృతి చెందారు ఈ సంఘటన మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ లోని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో నాచారానికి చెందిన భక్తులు ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళాకు వెళ్లారు. భక్తులు ప్రయాగ్ రాజ్ నుంచి తిరిగి వస్తుండగా జబల్‌పూర్‌లోని సిహోరా గ్రామ శివారులో రాంగ్‌రూట్‌లో వచ్చిన లారీ, మినీ బస్సుని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనా స్థలంలోనే చనిపోయారు. వాహనదారుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. వాహనం నంబర్ ఎపి 29 డబ్లు 1525గా ఉండడంతో ఆంధ్రప్రదేశ్ తొలుత పోలీసులు భావించారు. బాధితుల వద్ద గల ఆధార్ కార్డుతో నాచారం వాసులుగా గుర్తించారు. మృతులు, క్షతగాత్రులు పేర్లు ఇంకా వెల్లడించలేదు.

రేపటి నుంచే మేడారం మినీ జాతర

మేడారం, ఫిబ్రవరి 11: రేపటి నుంచి మేడారం మినీ జాతర జరుగనుంది. ఈ జాతర నాలుగు రోజుల పాటు సాగనుంది. ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ భక్తులు మొక్కులు చెల్లించుకోనున్నారు. ఈ మేరకు మేడారం లో ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే మేడారం అమ్మవార్లను దర్శించుకునేందుకు వేలాదిగా తరలివస్తున్నారు భక్తులు. రెండు ఏళ్లకు ఒకసారి కుంభమేళా తరహాలో?. మేడారం జాతర జరుగుతుంది. అయితే.. గతేడాది మేడారం మెగా జాతర జరిగింది. ఈ సారి?మేడారం మినీ జాతర జరుగనుంది.

2025 మహా కుంభానికి 45 కోట్ల మంది భక్తులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:ఫిబ్రవరి 11, 2025 నాటికి 450 మిలియన్ల (45 కోట్ల) మంది భక్తులు స్నాన ఆచారాలలో పాల్గొంటున్న మహా కుంభ్ 2025 చరిత్రలో అతిపెద్ద మతపరమైన సమావేశాలలో ఒకటిగా మారింది. 45 రోజుల్లో భక్తుల సంఖ్య 45 కోట్లకు చేరుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది, అయితే ఈ సంఖ్య ఇప్పటికే ఒక నెలలోనే సాధించబడింది, మహా కుంభం ఇంకా 15 రోజులు పూర్తయింది. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, గొప్ప ఆచారాలు మరియు అత్యాధునిక సాంకేతిక జోక్యాల సమ్మేళనంతో, ఈ కుంభమేళా క్రౌడ్ మేనేజ్‌మెంట్, శానిటేషన్ మరియు డిజిటల్ ఫెసిలిటేషన్‌లో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేసింది.సందర్శకుల సంఖ్య 45 కోట్లకు పైగా ఉండటంతో, క్రౌడ్ మేనేజ్ మెంట్ ప్రధాన దృష్టి సారించింది. తదుపరి అమృత స్నాన్ ఫిబ్రవరి 12, 2025న, మాఘ పూర్ణిమ స్నాన్, ఇది గురు బ్రహస్పతిని పూజించడం మరియు హిందూ దేవత గంధర్వుడు స్వర్గం నుండి పవిత్ర సంగమానికి దిగి వస్తాడనే విశ్వాసంతో ప్రసిద్ధి చెందింది. మాఘ పూర్ణిమ స్నాన సమయంలో రద్దీ నిర్వహణను సజావుగా నిర్వహించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 11, 2025 ఉదయం నుండి మేళా ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్'గా గుర్తించింది, ఇది కేవలం అవసరమైన మరియు అత్యవసర సేవలను మాత్రమే అనుమతిస్తుంది.మహా కుంభ్ 2025 రద్దీని నిర్వహించడానికి భారతీయ రైల్వే కూడా పూర్తి సామర్థ్యంతో పనిచేస్తోంది. ఫిబ్రవరి 9న, దాదాపు 330 రైళ్లు 12.5 లక్షల మంది యాత్రికులను రవాణా చేశాయి, ఫిబ్రవరి 10న మధ్యాహ్నం 3 గంటలకు మరో 130 మంది బయలుదేరారు. ఫిబ్రవరి 12, 2025న జరగబోయే అమృత్ స్నాన్ కోసం సన్నాహాలను అధికారులు మరియు కేంద్ర మంత్రి సమీక్షించారు. ప్రయాగ్‌రాజ్ జంక్షన్‌తో సహా మొత్తం ఎనిమిది స్టేషన్‌లు పూర్తిగా పని చేస్తున్నాయి, అయితే ప్రయాగ్ రాజ్ సంగం స్టేషన్ రద్దీ నిర్వహణ కోసం ప్రధాన స్నాన తేదీల సమయంలో తాత్కాలికంగా మూసివేయబడింది.

రాష్ట్ర ప్రభుత్వం, వివిధ సంస్థల సహకారంతో, బహుళ-స్థాయి భద్రత మరియు పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేసింది. ఏ1-ఆధారిత సిసిటివి కెమెరాలు, డ్రోన్ నిఘా మరియు నిజ-సమయ విశ్లేషణల నెట్‌వర్క్ నియమించబడిన రంగాలలో యాత్రికుల సురక్షిత కదలికను నిర్ధారిస్తుంది. స్నాన ఘాట్‌లకు యాక్సెస్‌ను క్రమబద్ధీకరించడానికి, రద్దీని తగ్గించడానికి పరిపాలన డిజిటల్ టోకెన్ సిస్టమ్‌ను కూడా ప్రవేశపెట్టింది. సీనియర్ సిటిజన్లు మరియు వికలాంగ భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి, కుంభం ఒక సమ్మిళిత ఆధ్యాత్మిక అనుభవంగా మిగిలిపోయింది.మహా కుంభ్ 2025 యొక్క చారిత్రక ప్రాముఖ్యతను జోడిస్తూ, గౌరవనీయులైన భారత రాష్ట్రపతి శ్రీమతి. ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 10, 2025న జరిగిన మతపరమైన ఉత్సవాల్లో పాల్గొంది. ఆమె సందర్శ నలో త్రివేణి సంగమంలో పవిత్ర స్నానమాచరించి, అత్యున్నత స్థాయి పాలనలో ఈవెంట్ యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పటిష్టం చేసింది. రాష్ట్రపతి కీలకమైన మతపరమైన ప్రదేశాలలో నివాళులర్పించారు మరియు సాధువులు మరియు భక్తులతో సంభాషించారు. అధ్యక్షుడు ముర్ముతో పాటు పలువురు కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు, గవర్నర్లు, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా సంగమంలో పవిత్ర స్నానం చేశారు.

బిఆర్ఎస్ బిజెపిలకు కులగణనపై మాట్లాడే నైతిక అర్హత లేదు

-బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ ఫిబ్రవరి 11 (ఏ ప్రెస్ న్యూస్); : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే మార్గదర్శకం నిలిచిందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎప్పుడో స్పష్టం చేశారని, ఎవరి లెక్క ఏంటో తేలాలన్నారు. కరీంనగర్ లో పొన్నం మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ బిజెపి దొందు దొందే రాంగ్ డైరెక్షన్ లో పోయేలా ఈ రెండు పార్టీలు ప్రవర్తిస్తున్నాయని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ బిజెపిలకు కులగణనపై మాట్లాడే నైతిక అర్హత లేదని, బిజెపి కులగణనను వ్యతిరేకిస్తు అపిడవిట్ ధాఖలు చేసిందని పొన్నం విమర్శలు గుప్పించారు. మొన్నటి సర్వేలో పాల్గొనని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీష్ రావు కు ఫామ్ లు పంపుతున్నామన్నారు. తాము ప్రణాళిక సంఘం ఆద్వర్యంలో కులగణన సర్వే చేశామని, వివరాలు ఇప్పుడైనా ఇవ్వాలని, అప్పుడే బిఆర్ఎస్ వాళ్లకు మాట్లాడే అవకాశం ఉంటుందని పొన్నం చురకలంటించారు.సర్వేలో పాల్గొనని వారికి మాట్లాడే అర్హత హక్కు లేదని, బిజెపికి చేతనైతే దేశవ్యాప్త సర్వే చేయడానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకరావాలని డిమాండ్ చేశారు. నిర్ణయం నుంచి నివేదిక దాకా నివేదిక నుంచి నిధుల దాకా ఎలా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు న్యాయం చేసేలా కృషి చేస్తుందని, మేధావులు, అన్ని కులాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని, ప్రజల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని వివరణ ఇచ్చారు.

మేధో సంపత్తికి ఆజ్యం పోస్తూ స్టార్ట్‌అప్‌లు రావాలి !

(12 ఫిబ్రవరి "జాతీయ ఉత్పాదకత దినం" సందర్భంగా)

12 ఫిబ్రవరి 1958న ఏర్పడిన "జాతీయ ఉత్పాదకత కౌన్సిల్ (నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్)"కు గుర్తుగా ప్రతి ఏట 12 ఫిబ్రవరిన "జాతీయ ఉత్పాదకత దినం (నేషనల్ ప్రొడక్టివిటీ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. వ్యక్తి నుంచి బడా పరిశ్రమల వరకు వారి వారి ఉత్పాదకతకు పెంచి పోషించడానికి అనునిత్యం కావలసిన నాణ్యత పై దృష్టి, ఆరోగ్యకర పోటీతత్వం, క్రియాశీలత, మానవ వనరుల అభివృద్ధి, విలక్షణ ఆవిష్కరణలు లేదా ఇన్నొవేషన్‌లకు ప్రోత్సహించి, పెద్ద పీట వేస్తూ సుస్థిర దేశాభివృద్ధికి బాటలు వేయడాన్ని జాతీయ ఉత్పాదకత దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి.

మేధో సంపత్తిని పరిరక్షించుకుంటూ అధిక ఉత్పాదకతను నమోదు చేయడం:

ఆధునిక డిజిటల్ ఏఐ యుగం అందిపుచ్చుకున్న శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సాంప్రదాయ పద్ధతులకు అవసరమైన సవరణలు చేసుకుంటూ ప్రగతి పరుగులు పెట్టించాలనే ఉద్దేశంతో జాతీయ ఉత్పాదకత దినం-2025 ఇతివృత్తంగా "ఆలోచనల నుంచి ప్రభావితం కావడం : స్టార్ట్‌అప్‌ల్లో పోటీతత్వం పెంచడానికి మేధో సంపత్తి పరిరక్షణ" అనే అంశాన్ని తీసుకున్నారు. జాతీయాభివృద్ధి పరుగులు పెట్టించడానికి మనలో ఉద్భవించిన విలక్షణ ఆలోచనలు, ఆవిష్కరణలను క్షేత్ర స్థాయిలో ఆచరణలో పెట్టడం నేటి కనీస అవసరంగా మారిందని ఈ వేదికలు వివరిస్తున్నాయి. ఆర్థికాభివృద్ధి, ఆవిష్కరణలు, పరిశ్రమల్లో ఆరోగ్యకర పోటీతత్వం, దీర్ఘకాలిక విజయాలకు మేధో సంపత్తిని రక్షించుకోవడం, వినుత్న ఆలోచనలకు ఆజ్యం పోయడం లాంటివి సుసాధ్యం చేయడానికి వ్యక్తులు, మేధావులు, విద్యావేత్తలు, పాలసీ మేకర్స్, పరిశ్రమలు కృషి చేయడం అవసరమని ప్రచారం చేయడం కొనసాగుతున్నది.

జాతీయ ఉత్పాదకత దినం వేదికగా కార్యక్రమాలు:

జాతీయ ఉత్పాదకత దినం రోజున అంకుర సంస్థలను ప్రోత్సహించడానికి పరిశ్రమల్లో లేదా కంపెనీల్లో కార్యశాలలు, వెబినార్లు, ఆన్‌లైన్ పోటీలు, హాకథాన్లు, కేసు స్టడీస్, సిఎస్ఆర్ చొరవ, ఐపిఆర్ రిజిస్ట్రేషన్లు, అర్హులకు అవార్డులు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఉత్పాదకత అంటే తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తులు చేయడం మాత్రమే కాదని, మనం స్మార్ట్ ఆలోచనలను ఆచరణలో పెట్టడం, నవ్య ఆలోచనలను ఆచరణలో పెట్టడం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నూతన ఆవిష్కరణలకు ఆజ్యం పోయడం కొనసాగాలని గమనించాలి. ఈ మార్గంలో ఔత్సాహికులు, విద్యార్థినీవిద్యార్థులు, ఉద్యోగులు, ఆవిష్కర్తలు, సృజనశీల మేధావులు తమ తమ పరిధిలో ఉత్పాదకత పెంచడానికి కృషి చేయాలని భావించాలి.

నేటి నవ్య ఆలోచనలు, ఆవిష్కరణలను సత్వరమే ఆచరణలో పెడుతూ, నేటి టెక్నాలజీ రేపు అవుట్‌డేట్ అవుతుందని గమనించి తమ తమ పరిధిలో ఉత్పాదకత పెంచడానికి అందురు కృషి చేస్తే ప్రపంచం దేశాల్లో "స్టార్ట్‌అప్‌ల హబ్‌గా భారతం" గుర్తించబడుతుందని ఆశిద్దాం, అత్యధిక ఉత్పాదకత రికార్డు చేసే స్థాయికి చేరుదాం.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

వేవ్స్ 2025లో భాగంగా క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ సీజన్-1లో విద్యను గేమింగ్‌తో సమన్వయం చేసే కార్యక్రమాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్డీజీ) పై మీ నగర పురోగతిపై మీకు లోతైన అవగాహన ఉంటే, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం సిద్ధంగా ఉంది. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్)- 2025 నగర సుస్థిరత ప్రయత్నాలు, సవాళ్లు, విజయాలను అర్థం చేసుకున్న వ్యక్తులకు ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోంది.

'సిటీ క్వెస్ట్: షేప్స్ ఆఫ్ భారత్' అనేది సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్డీజీ) దృక్కోణంలో పట్టణ అభివృద్ధి ప్రమాణాలను గేమ్ రూపంలో అందించే వినూత్న విద్యా గేమ్. ఇది వేవ్స్ 2025లో భాగంగా జరుగుతున్న క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్‌లో ఒక ముఖ్యమైన భాగం. ఈ గేమ్ ను 56 భారతీయ నగరాల సామర్థ్యాలు, సవాళ్లను అన్వేషిస్తూ, చిన్ననాటి ట్రంప్ కార్డ్ గేమ్ ఆనందాన్ని పునరుద్ధరించడానికి రూపొందించారు.

స్థిరమైన భవిష్యత్తు వైపు గణనీయమైన అడుగులు వేస్తున్న నగరాల ఘనతను ప్రదర్శించడానికి ఈ వేదిక అవకాశాన్ని అందిస్తుంది. సుస్థిర నగర ఛాంపియన్ గా నిలబడండి. మీ నగరం ఎస్ డిజి ప్రయాణం గురించి మీ విజ్ఞానాన్ని ప్రదర్శించే అవకాశాన్ని పొందండి, విజేతలను మే 1 నుండి 4, 2025 వరకు ముంబైలోని వేవ్స్ 2025 లో సన్మానించనున్నారు.

'సిటీ క్వెస్ట్' గేమ్‌లో ఆటగాళ్లు సింగిల్-ప్లేయర్ ఫార్మాట్‌లో కంప్యూటర్ ప్రత్యర్థితో పోటీ పడతారు, ఇందులో నగరాల కార్డుల డెక్ ను ఉపయోగిస్తారు. ప్రతి కార్డు ఆరు ప్రామాణికాలను కలిగి ఉంటుంది, ఇవి ఆకలి సూచిక, మంచి ఆరోగ్యం, శ్రేయస్సు, లింగ సమానత్వం వంటి వివిధ గణాంకాల ఆధారంగా నగరాల అభివృద్ధిని పోల్చడానికి సహాయపడతా యి. ఈ గేమ్ నీతి ఆయోగ్ అర్బన్ ఇండెక్స్ (2021) ను ఉపయోగించి 56 నగరాల్లో 15 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ట్రాక్ చేస్తుంది ఇంకా టాప్ 6 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ఉపయోగిస్తుంది.

ఇంటరాక్టివ్ గేమ్ ప్లే ద్వారా, ఇది 56 భారతీయ నగరాల అభివృద్ధి సవాళ్లు, విజయాలపై సుస్థిర అభ్యాసాల ప్రభావాన్ని గుర్తించేలా ఆటగాళ్లకు అవగాహన కల్పిస్తుంది.

'సిటీ క్వెస్ట్' గేమ్‌లో ప్రతి నగరానికి సంబంధించిన సమాచారాన్ని అన్వేషించేటప్పుడు, ఆటగాళ్లు వ్యక్తిగత, సమూహ చర్యలు భారతదేశ సుస్థిరత పనితీరు గ్లోబల్ స్థాయిలో ఎంత ప్రభావితం చేస్తుందనే దానిపై అవగాహన పొందుతారు.

'సిటీ క్వెస్ట్: షేప్స్ ఆఫ్ భారత్' గేమ్‌లో అన్ని వయస్సుల వ్యక్తులు పాల్గొనవచ్చు. ఈ గేమ్ చిన్ననాటి కార్డ్ గేమ్‌ల సంతోషాన్ని గుర్తుకుతెస్తూ, , భారతదేశంలోని 56 నగరాల గురించి కొత్త కోణంలో తెలుసుకునే అవకాశం ఇస్తుంది. గేమ్‌లో పాల్గొనడం ద్వారా, ఆటగాళ్లు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో చేసిన తమ నగరాల ప్రగతిని తెలుసుకోవచ్చు. గేమ్‌లో జాతీయ,నగర-నిర్దిష్ట లీడర్‌బోర్డులు ఉన్నాయి, ఇవి ఆటగాళ్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహిస్తాయి. అంతేకాక, ఆటగాళు తాము ఉండే నగరం నుంచి సైన్ అప్ చేయవచ్చు, ఇది సామాజిక భావనను, తన ప్రాంతం పట్ల గర్వభావాన్ని పెంపొందిస్తుంది.

'సిటీ క్వెస్ట్: షేప్స్ ఆఫ్ భారత్' అనే విద్యా గేమ్‌ను ఇటీవల ఐఐటీ బాంబేలో జరిగిన ఇ-నమ్మిట్ 2025లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు 30,000 మందికి పైగా విద్యార్థులతో నిండి, అపూర్వ ఉత్సాహం, ఉత్సుకత, అంతులేని ఆనందాన్ని నింపింది.

ఐఐటి బాంబేలో జరిగిన ఇ-నమ్మిట్ 2025 లో, సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖతో కలిసి 'సిటీ క్వెస్ట్'ను అభివృద్ధి చేస్తున్న ఇ-గేమింగ్ ఫెడరేషన్ (ఈజీఎఫ్) గేమింగ్, స్టార్టప్‌లు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై ముఖ్యమైన చర్చలను నిర్వహించింది. ఈ చర్చలు ఆధునిక పారిశ్రామిక వేత్తల్లో గేమింగ్ పరిశ్రమ వినూత్న సాంకేతికతల పాత్రను స్పష్టంగా చూపించాయి.

నందన్ నీలేకని, అనుపమ్ మిట్టల్, సోనమ్ వాంగ్ చుక్ లు ఈ సమ్మిట్ లో కీలక పాత్ర పోషించారు. సిటీ క్వెస్ట్ ఐఐటిబి విద్యార్థులు నందర్శకుల దృష్టిని ఎంతో ఆకర్షించింది. రాబోయే వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ 2025, అలాగే క్రియేట్ ఇన్ ఇండియా సీజన్ 1 ఛాలెంజెస్ పై ఆసక్తి రేకెత్తించింది.

సిటీ క్వెస్ట్ భారతీయ నగరాల గురించి ఇంటరాక్టివ్ స్టోరీ టెల్లింగ్ ద్వారా విద్యార్థులకు అందులో లీనమయ్యే విధంగా అనుభవాన్ని అందించింది. ఎస్డీజీ గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో భారతదేశం పనితీరును గణనీయంగా పెంచడంలో రోజువారీ చర్యల ద్వారా భారతీయ పౌరుల చురుకైన భాగస్వామ్యం అవసరాన్ని ప్రముఖంగా తెలిపింది.

సిటీ క్వెస్ట్ ట్రంప్ కార్డుల ద్వారా ఒకరితో ఒకరు పోటీ పడుతూ తమ స్వస్థలాలకు బ్రాండ్ అంబాసిడర్లుగా విద్యార్థుల మధ్య ఉత్తేజకరమైన పోటీలు నిర్వహించారు. ప్రతి గంటకు ఎంపికైన విజేతకు సిటీ క్వెస్ట్ డెక్స్ ప్రత్యేక ఎడిషన్ ను బహుమతిగా అందజేశారు.

సిటీ క్వెస్ట్ ముఖ్యాంశాలు: షేప్స్ ఆఫ్ భారత్:

సృజనాత్మక గేమ్ ప్లే: ఆటగాళు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో నగరాల పాత్రను అంచనా వేసేందుకు వ్యూహాత్మక ఆలోచనను ఉపయోగించి స్నేహపూర్వక పోటీలలో పాల్గొంటారు. ఈ విధానం సమాజ భావనను, పౌర గర్వాన్ని పెంపొందిస్తుంది.

అంతరాలను పూడ్చడం: గేమిఫికేషన్ విధానం, ప్రజల భాగస్వామ్యం లో అంతరాన్ని సమర్థవంతంగా ఎలా పూడ్చగలదో సిటీ క్వెస్ట్ ఉదాహరణగా నిలుస్తుంది, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భారతదేశ యువతను విద్యావంతులను చేయడానికి, ప్రేరేపించడానికి ఒక ప్రోత్సాహకర పద్ధతిని అందిస్తుంది.

రాబోయే వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్ 2025) తేదీలు, వేదికను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. సృజనాత్మక రంగాల్లో భారతదేశాన్ని ప్రపంచ నాయకత్వ హోదాలో నిలబెట్టడానికి ఉద్దేశించిన ఈ మైలురాయి కార్యక్రమం 2025 మే 1 నుండి 2025 మే 4 వరకు ముంబైలో జరుగుతుంది.

హెచ్ఐవీ టెస్ట్ చేయించుకున్న బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హెచ్ఐవీ పరీక్ష చేయించుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు. జీ7 దేశాల నాయకుల్లో హెచ్ఐవీ టెస్ట్ చేయించుకున్న మొదటి దేశాధినేత స్టార్మర్ అని ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. హెచ్ఐవీ పరీక్ష వార్షికోత్సవం సందర్భంగా ఆయన టెస్ట్ చేయించుకున్నారని తెలిపింది. దేశ ప్రజలంతా ఈ టెస్టులు చేయించుకోవాలని పిలుపునిచ్చింది.

ఈసందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ హెచ్ఐవీ టెస్ట్ చాలా ముఖ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. క్షణాల్లో పరీక్ష పూర్తవుతుందని వారం రోజుల పాటు ఈ పరీక్షను ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. 2030 నాటికి కొత్త హెచ్ఐవీ కేసులు నమోదు కాకూడదనే లక్ష్యాన్ని అందుకోవడానికి అందరూ ముందుకొచ్చి టెస్టు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ నెల 25-26న ప్రయాగరాజ్ లో పర్యటించనున్న ప్రముఖ బ్రిటన్ యాత్రా రచయితలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:ప్రయాగరాజ్ కుంభమేళా వైభవం, దైవికత దేశవ్యాప్తంగా భక్తులను సమ్మోహితులను చేయడంతోపాటు విదేశీ పర్యాటకులు, యాత్రా రచయితల దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. బ్రిటన్ కు చెందిన ప్రముఖ యాత్రా రచయితల బృందం ఈ నెల 25, 26 తేదీల్లో మహా కుంభమేళాను సందర్శించనున్నది. ఇందులో భాగంగా కుంభమేళాను మాత్రమే కాకుండా ఇతర మతపరమైన, చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం గల ప్రదేశాలను కూడా ఈ బృందం సందర్శిస్తుంది.

ఉత్తరప్రదేశ్‌లో పర్యాటకానికి అపారమైన అవకాశాలున్నాయని, అయితే విదేశీ పర్యాటకులను ఈ పరంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఉత్తరప్రదేశ్ పర్యాటక మంత్రి శ్రీ జయవీర్ సింగ్ అన్నారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించేలా అంతర్జాతీయ స్థాయి రచయితలు, పాత్రికేయులను ఆహ్వానిస్తున్నారు. అంతర్జాతీయ పర్యాటక పటంలో ఉత్తరప్రదేశ్ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని బలంగా చాటడమే లక్ష్యంగా చేస్తున్న ఈ ప్రయత్నంలో బ్రిటిష్ యాత్రా రచయితల సందర్శన ఒక భాగం.

విశిష్టమైన ఈ వేడుకను ఆస్వాదించేలా, మహాకుంభమేళా సందర్భంగా విదేశీ పర్యాటకుల కోసం పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. వసతి సదుపాయాలు, మార్గనిర్దేశక సేవలు, డిజిటల్ సమాచార కేంద్రాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ద్వారా విదేశీ యాత్రికులు భారతీయ సంస్కృతి సంప్రదాయాలతో మమేకమయ్యే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది.

కుంభమేళాను మాత్రమే కాకుండా ప్రయాగరాజ్ తోపాటు ఇతర ముఖ్యమైన ప్రదేశాలనూ బ్రిటిష్ రచయితల బృందం సందర్శిస్తుంది. ప్రయాగరాజ్ కోట, ఆనంద భవన్, అక్షయవట,ల్రైడ్ పార్క్, సంగమ ప్రాంతం వంటి ప్రదేశాల్లో వారు పర్యటిస్తారు. అంతేకాకుండా అయోధ్య, వారణాసి, లక్నో సహా ఉత్తరప్రదేశ్‌లోని ఇతర ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో పర్యటించి రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిశీలిస్తుంది.

బ్రిటిష్ యాత్రా రచయితల సందర్శన రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా కీలకమైన అంశంగా నిలుస్తుంది. మహా కుంభమేళా వైభవాన్ని ప్రపంచానికి చాటడం మాత్రమే కాకుండా, ఉత్తరప్రదేశ్ ను ప్రధాన అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా నిలపడానికి విదేశీ రచయితల పర్యటన ఎంతగానో దోహదం చేస్తుంది. సుసంపన్నమైన ఉత్తరప్రదేశ్ వారసత్వం, ఆధ్యాత్మిక ప్రదేశాలు, సహజ సౌందర్యాలకు అంతర్జాతీయంగా గుర్తింపు తేవడంతో పాటు ప్రపంచంలోని అగ్రగామి పర్యాటక గమ్యస్థానాల్లో ఒకటిగా రాష్ట్రాన్ని నిలపడం ప్రభుత్వ లక్ష్యం.

ఇంటర్నెట్ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలి

-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, రచయిత, విశ్రాంతి ప్రిన్సిపల్

హైదరాబాద్, ఫిబ్రవరి 11:ప్రపంచాన్ని ఇంటర్నెట్

కుగ్రామంగా మార్చిందని, నేడు ఇంటర్నెట్ వినియోగదారులు తగు జాగ్రత్తలు తీసుకొని దానిని వాడాలని, అజాగ్రత్త పడితే చూస్తుగానే మోసపోవడం జరుగుతుందని విశ్రాంతి ప్రిన్సిపల్ డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, రచయిత, మోటివేషనల్ స్పీకర్ అన్నారు. ఈ రోజు కరీంనగర్ ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటి విభాగం సౌజన్యంతో ఏర్పాటు చేసిన "సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇంటర్నెట్ కత్తికి రెండు వైపులా పదునుంటుందని, దానిని సద్వినియోగం చేసుకున్న వారికి ఉజ్వల భవిత, దుర్వినియోగం చేసుకున్న వారిని పాతాళానికి తొక్కేయగల సామర్థ్యం ఉందని అందరు తెలుసుకోవాలన్నారు. నేడు పెరుగుతున్న శాస్త్రసాంకేతికతతో పాటు సైబర్ నేరగాళ్లు కూడా పలు విధాలుగా ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నాయని గుర్తెరిగి మన జాగ్రత్తల్లో మనం ఉండాలని సూచించారు. ఇంటర్నెట్ మోసాల బారిన పడిన ఎంతో మంది యువత బలవన్మరణాలకు కూడా పాల్పడడం చూస్తున్నామని గుర్తు చేశారు. ఇంటర్నెట్ వినియోగదారుల వ్యక్తిగత సమాచారం కూడా బహిర్గతం అవుతున్న వేళ ఏ క్షణమైనా మనం మోసపోతామనే భావన మరువకుండా అతి జాగ్రత్తగా అంతర్జాలాన్ని వాడుకోవాలి సూచించారు. కరీంనగర్ జిల్లా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ అధ్యక్షతన నిర్వహించిన "సేఫర్ ఇంటర్నెట్ డే" వేదికగా జిల్లా ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్ తిరునగరి అభినవ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్నెట్ ప్రయోజనాలు, దుర్వినియోగాలు, మోసాలు, తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ అశోక్, కరీంనగర్ ఐటి టవర్స్ బాధ్యులు, అధ్యాపకులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

ఆహ్వానం
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో
తెలంగాణ రచయితల సంఘం-జంట నగరాలు
కందుకూరి శ్రీరాములు డా.నాళేశ్వరం శంకరం డా.నందిని సిధారెడ్డి
ముగ్గురు కవుల సప్తతి సభలు
16.ఫిబ్రవరి 2025, ఉదయం 10.00 గం॥ లకు
రవీంద్రభారతి సమావేశ మందిరం
పారంభ సమావేశం
ఉ.10.00 నుంచి మ.11.30 గం॥ వరకు
ఆహ్వానం : డా. కొండపల్లి నీహారిణి
సభాధ్యక్షత : బైస దేవదాసు
ముఖ్య అతిథి : దేశపతి శ్రీనివాస్, తాపసమండలి సభ్యులు
విశిష్ట అతిథులు : డా. మామిడి హరికృష్ణ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు
: దేవీ ప్రసాద్, తెలంగాణ ఉద్యమ ఎన్జీవో నాయకులు
: విరాహత్ అలీ, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు.
సప్తతి మొదటి సభ
ఉ.11.30గం. నుంచి మ.1.00 గం. వరకు
కవి : కందుకూరి శ్రీరాములు
ఆహ్వానం : నరేశ్ చారి
సభాధ్యక్షత : డా.బెల్లంకొండ సంపత్ కుమార్
ప్రసంగం : డా.తూర్పు మల్లారెడ్డి
కవి భాషణం
సప్తతి రెండవ సభ
మ.1.30గం. నుంచి మ.3.30 గం. వరకు
కవి : డా.నాళేశ్వరం శంకరం
ఆహ్వానం : కందాళై రాఘవాచార్య
సభాధ్యక్షత : డా.రూప్ కుమార్ దబ్బీకార్
ప్రసంగం : డా.ఏనుగు నరసింహారెడ్డి
కవి భాషణం
సప్తతి మూడో సభ
మ.3.30గం. నుంచి సా.5.00 గం. వరకు
కవి : డా. నందిని సిధారెడ్డి
ఆహ్వానం : గుండెల్లి ఇస్తారి
సభాధ్యక్షత : డా.పాశిద్దే రంగయ్య
ప్రసంగం : డా. వి. శంకర్
కవి భాషణం
వందన సమర్పణ : గడ్డం సులోచన

'సంఘటితత్వాన్ని, ఐక్యతను బలోపేతం' చేయడం' అన్న ప్రాధాన్యతాంశంపై మంత్రులసమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:సోమవారం నుంచి ఈనెల 14 వరకు జరగనున్న సామాజిక అభివృద్ధి కమిషన్ 63వ సదస్సులో కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి సావిత్రీ ఠాకూర్ నేతృత్వంలో భారత్ పాల్గొనబోతోంది. సమ్మిళిత సామాజిక విధానాలను ముందుకు తీసుకెళ్లడం, ప్రపంచవ్యాప్తంగా సామాజిక శ్రేయస్సును ప్రోత్సహించడంపై దృష్టిపెడుతూ.. కీలకమైన సామాజిక అభివృద్ధి అంశాలపై చర్చలను ప్రోత్సహించడం, భాగస్వామ్యాలను పెంపొందించడం ఈ సదస్సు లక్ష్యం.

ఈ సమావేశాల్లో కీలక చర్చల్లో భారత్ క్రియాశీలంగా పాల్గొంటుంది. 'సంఘటితత్వాన్ని, ఐక్యతను బలోపేతం చేయడం' అన్న ప్రాధాన్యతా అంశంపై భారత ప్రకటనను సహాయమంత్రి శ్రీమతి సావిత్రీ ఠాకూర్ మంగళవారం మంత్రుల సమావేశంలో సమర్పిస్తారు.

"పునరావృత్తమవుతున్న, కీలకమైన సంక్షోభాల నేపథ్యంలో సామాజిక ఏకతను ప్రోత్సహించే విధానాలు' వంటి అంశాలపై చర్చల్లో భారత ప్రతినిధి బృందం పాల్గొంటుంది. సార్వత్రిక హక్కుల ఆధారిత సామాజిక రక్షణ వ్యవస్థలపై జరిగే చర్చల్లోనూ ప్రతినిధులు భాగస్వాములవుతారు. సామాజిక ఐక్యతను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన విధానాలు, కార్యక్రమాలను ఈ సమావేశంలో భారత ప్రతినిధి బృందం ప్రత్యేకంగా పేర్కొంటుంది.

ఈ సామాజిక అభివృద్ధి సదస్సు సందర్భంగా జరిగే చర్చలు.. సామాజిక రుగ్మతలను పరిష్కరించడంలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడంతోపాటు సంక్షోభాలను ఎదుర్కొనగల సన్నద్ధతను మెరుగుపరుస్తాయని భావిస్తున్నారు.

అనుభవాలను పంచుకోవ డానికి, అంతర్జాతీయ సహచరుల నుంచి అవసరమైన అంశాలను స్వీకరించడం ద్వారా మరింత దృఢమైన, ఐక్యతతో కూడిన సమాజ నిర్మాణానికి భారత్ కట్టుబడి ఉంది.

విజయనగరంలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ దారుణ హత్య



అమరావతి, ఫిబ్రవరి 11:మండలంలో నెమలం గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కోనారి. ప్రసాద్ (28) హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే.. మండలంలో నెమలాం గ్రామానికి చెందిన కోనారి. ప్రసాద్ (28) (ఇలియాస్ అప్పలనాయుడు) బెంగళూరులో ఐబీఎం కంపెనీలో ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం పెండ్లి సంబంధాల కోసం సొంతూరుకు వచ్చి సోమవారం అర్ధరాత్రి గురైనట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై జి.సాగర్ బాబు, బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మంగళవారం ఉదయం డాగ్ స్క్వాడ్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలను పర్యవేక్షించారు. బొబ్బిలి డీ.ఎస్.పి భవ్య రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులు తల్లి అప్పమ్మ, తండ్రి సన్యాసిరావు, అక్క స్వాతి రోదనలు మిన్నంటాయి. సంఘటనా స్థలాన్ని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి. వెంకట చిన్నప్పల్ నాయుడు పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దురదృష్టకరమని ఆయన తెలిపారు.

ఇండియా ఎనర్జీ వీక్ 2025లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:ఇండియా ఎనర్జీ వీక్ 2025 సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు వీడియో సందేశం ద్వారా తన వ్యాఖ్యలను అందించారు. యశోభూమిలో జరిగిన సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, హాజరైన వారు కేవలం ఎనర్జీ వీక్‌లో భాగమే కాదు, భారతదేశ శక్తి ఆశయాలకు కూడా అంతర్భాగమని ఉద్ఘాటించారు. ఈ ఈవెంట్‌లో వారి కీలక పాత్రను హైలైట్ చేస్తూ, విదేశాల నుండి వచ్చిన విశిష్ట అతిథులతో సహా పాల్గొనే వారందరికీ ఆయన సాదర స్వాగతం పలికారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు 21వ శతాబ్దం భారతదేశానికి చెందినదని నొక్కి చెబుతూ, ''భారతదేశం తన అభివృద్ధిని మాత్రమే కాకుండా ప్రపంచ వృద్ధిని కూడా నడుపుతోంది, ఇంధన రంగం గణనీయమైన పాత్ర పోషిస్తోంది'' అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. భారతదేశ ఇంధన ఆశయాలు ఐదు స్తంభాలపై నిర్మించబడ్డాయి: వనరులను ఉపయోగించడం, తెలివైన మనస్సులలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం, ఆర్థిక బలం మరియు రాజకీయ స్థిరత్వం, వ్యూహాత్మక భౌగోళిక శక్తి వాణిజ్యాన్ని ఆకర్షణీయంగా మరియు సులభతరం చేయడం మరియు ప్రపంచ సుస్థిరతకు నిబద్ధత అని ఆయన నొక్కి చెప్పారు. ఈ అంశాలు భారతదేశ ఇంధన రంగంలో కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

విక్షిత్ భారత్ కోసం రాబోయే రెండు దశాబ్దాలు చాలా కీలకమని నొక్కిచెప్పిన ప్రధాన మంత్రి, రాబోయే ఐదేళ్లలో అనేక ముఖ్యమైన మైలురాళ్లను సాధిస్తామని హైలైట్ చేశారు. 500 గిగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని జోడించడం, భారతీయ రైల్వేలకు నికర సున్నా కార్బన్ ఉద్గారాలను సాధించడం మరియు ఏటా ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడంతో సహా భారతదేశం యొక్క అనేక ఇంధన లక్ష్యాలు 2030 గడువుకు అనుగుణంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ లక్ష్యాలు ప్రతిష్టాత్మకంగా అనిపించవచ్చు, అయితే గత దశాబ్దంలో సాధించిన విజయాలు ఈ లక్ష్యాలను చేరుకుంటాయనే విశ్వాసాన్ని కలిగించాయని ఆయన అంగీకరించారు.

"గత దశాబ్దంలో భారతదేశం పదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు ఎదిగింది'' అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో భారతదేశం యొక్క సౌరశక్తి ఉత్పత్తి సామర్థ్యం ముప్పై రెండు రెట్లు పెరిగిందని, ఇది ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా ఉందని ఆయన హైలైట్ చేశారు. భారతదేశం యొక్క నాన్-ఫాసిల్ ఇంధన శక్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగిందని మరియు పారిస్ ఒప్పందం యొక్క లక్ష్యాలను సాధించిన మొదటి ఉ20 దేశంగా భారతదేశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత రేటు పంతొమ్మిది శాతంతో ఇథనాల్ మిశ్రమంలో భారతదేశం సాధించిన విజయాలను ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు, ఇది విదేశీ మారక ద్రవ్యం పొదుపు, గణనీయమైన రైతు ఆ

మన్యంలో ప్రశాంతంగా బంద్

-1/70 చట్టాన్ని కొనసాగించాలంటున్న గిరిజనం
-స్వచ్ఛందంగా విద్య, వాణిజ్య సముదాయాలు క్లోజ్
-ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వాయిదా
-రేపు కూడా కొనసాగనున్న బంద్
-1/70 చట్టం రద్దు చేయబోమని చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 11:అటవీ శాఖ, గిరిజన సంక్షేమం కోసం అమలు చేస్తున్న 1/70 చట్టం రద్దు చేయనున్నారనే వార్తల నేపథ్యంలో మన్యం జిల్లాల గిరిజన పరిరక్షణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు పరిశీలించాలన్నారు అయ్యన్న. అదే జరిగితే వన్ ఆఫ్ సెవెంటీ చట్టం రక్షణ కోల్పోవాల్సి వస్తుందనేది ఆందోళన. ఈ క్రమంలో ఆదివాసీ సంఘాల బంద్ కు వైసీపీ మద్దతు ప్రకటించింది.

48గంటల బంద్ నేటి ఉదయం ప్రారంభమైంది. జిల్లా కేంద్రం పాడేరులో ఎక్కడికక్కడ వాహనాలను అడ్డుకుంటున్నారు. ఇవాళ, రేపు బంద్ జరుగుతున్న నేపథ్యంలో పర్యాటక కేంద్రాలు మూతపడ్డాయి. విద్యా, వాణిజ్య సముదాయలను స్వచ్ఛందంగా మూసివేశారు. బంద్ నేపథ్యంలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను వాయిదా వేశారు అధికారులు..

స్పీకర్ వ్యాఖ్యలతో గిరిజనుల గరం గరం..

ఇటీవల విశాఖలో జరిగిన రీజనల్ టూరిజం పెట్టుబడిదారుల సదస్సులో ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన సూచనలతో ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పర్యాటక కేంద్రాలను ఫ్రీజోన్ చేయడం ద్వారా పెట్టుబడులకు అవకాశం కల్పించే దిశగా వున్న సౌకర్యాలపై అసహనం స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్-2047లో భాగంగా టూరిజం పాలసీని ముందుకుతెచ్చిన కూటమి ప్రభుత్వం ప్రకృతి సిద్ధమైన ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాలను ప్రైవేటుకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తుందని మండిపడుతున్నారు గిరిజనులు.. పాలకుల విధానాల ఫలితంగా గిరిజన సలహా మండలి (టీఏసీ), పీసా చట్టం వంటి గిరిజన రక్షణ కవచాలు ఒక్కొక్కటీ నిర్వీర్య దిశగా వెళ్తున్నాయని ఫైర్ అవుతున్నారు.. ఆదివాసీ ప్రాంతంలో గిరిజనులకు ఉద్యోగ రిజర్వేషన్‌ను కల్పించే జీవో3 రద్దుతో అనేక మంది గిరిజనేతర ఉద్యోగులు ఏజెన్సీకి రావడంతో ఇక్కడి గిరిజన యువతకు ఉద్యోగాలు లేకుండాపోయాయి. ఈ విషయమై ఆదివాసీల్లో అసంతృప్తి నెలకొంది. ఈ క్రమంలో ఆదివాసీల హక్కులు, చట్టాల రక్షణకు కొన్నాళ్లుగా ఆందోళనలు, నిరసనలు జరుగుతున్నాయి.

ఈ తరుణంలో స్పీకర్ అయ్యన్న చేసిన వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోసినట్టు అయ్యింది.. అయితే, బంద్ ప్రభావంతో అరకు, పాడేరు ఏరియాలో పర్యాటక కేంద్రాలు పూర్తిస్థాయిలో మూతపడ్డాయి. మరోవైపు.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉంటడంతో ర్యాలీలు, బహిరంగ సభలపై నిషేధం విధించారు పోలీసులు.. అయితే వాహనాల రాకపోకలను నిరసనకారులు అడ్డుకుంటున్నారు..

1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదు- చంద్రబాబు

కాగా గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. బంద్ ను విరమించాలని పిలుపునిచ్చారు.

వైసీపీ విషప్రచారం - మంత్రి గుమ్మిడి..

యాక్ట్ 1/70 మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని, 1/70 యాక్ట్ ను పరిరక్షిస్తామని, ఆదివాసీ చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజనులు ఆందోళన చెందవద్దని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు విషప్రచారం చేస్తూ.. అసత్యాలు చెప్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. 5ఏళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జగన్ గిరిజనుల జీవితాలతో ఆడుకున్నారని, అటవీ ప్రాంతాలను గంజాయికి అడ్డాగా మార్చిన వైఎస్సార్‌సీపీ నేతలు గిరిజనుల ఉపాధికి గండికొట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చటంతో పాటు గిరిజనులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

కార్పొరేషన్ చైర్మన్లకు జీతాలు ఖరారు !

అమరావతి, ఫిబ్రవరి 11:రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లు, బోర్డులు, ఆర్గనైజేషన్ల చైర్మన్లకు జీతాలు, అలవెన్సులు ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం కార్పొరేషన్లు, వివిధ సంస్థలను ఏ,బి కేటరిగా విభజించి వేతనాలు నిర్ణయించారు.

ఏ కేటగిరి చైర్మన్లకు నెలకు రూ 1.25 లక్షల జీతంతో పాటు ఇతర అలవెన్సులు కలిపి రూ 2,77,500, బి కేటగిరి చైర్మన్లకు నెలకు రూ 60 వేల జీతం, ఇతర అలవెన్సులు కలుపుకుని మొత్తం రూ 1,93,500 లను ఇవ్వనున్నట్టు ఉత్తర్వుల్లో వెల్లడించారు.

ఏ,బి కేటగిరిల్లోని కార్పొరేషన్ల డైరెక్టర్లకు నెలకు అన్ని అలవెన్సులను కలుపుకుని రూ 20 వేల జీతాన్ని ఖరారు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ కేటగిరి చైర్మన్లు 39 మంది ఉండగా బి కేటగిరి చైర్మన్లు 42 మంది ఉన్నారు.

భారతదేశం మరియు ఇజ్రాయెల్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమయ్యాయి, బలమైన సంబంధాలను ప్రతిజ్ఞ చేస్తాయి: - శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:భారతదేశం మరియు ఇజ్రాయెల్ యొక్క ఉమ్మడి శత్రువు తీవ్రవాదం మరియు రెండు దేశాల ప్రధానులు దానిని నిర్మూలించడానికి ఉమ్మడి ఉద్దేశ్యంతో పని చేస్తారు. ఈ రోజు న్యూఢిల్లీలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (అఏఏ) నిర్వహించిన ఇండియా ఇజ్రాయెల్ బిజినెస్ ఫోరమ్‌లో కేంద్ర వాణిజ్య ఉ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ప్రసంగించారు.

గత దశాబ్దంలో, దేశంలోని ప్రతి మూలకు ఆర్థిక శ్రేయస్సును తీసుకెళ్ళడానికి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై బలమైన ప్రాధాన్యతనిస్తూ, దేశంలోని స్థూల ఆర్థిక మూలాధారాలను బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని శ్రీ గోయల్ పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రజా సంక్షేమం అందించేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను కూడా ఆయన ఎత్తిచూపారు. ఈరోజు ప్రయత్నాలు గొప్ప డివిడెండ్లను ఇచ్చాయి. కోవిడ్, యుద్ధం మరియు అల్లకల్లోల భౌగోళిక రాజకీయ సమయాల మధ్య తట్టుకునే సామర్థ్యంతో దేశం బలమైన స్థూల ఆర్థిక మూలాధారాలపై నిలబడి ఉందని ఆయన అన్నారు.అవకాశాలను ఉపయోగించుకోవడానికి దేశాన్ని సిద్ధం చేసే ప్రయత్నంలో, శ్రీ గోయల్ 10 డిఎస్ గురించి మాట్లాడారు - ప్రజాస్వామ్యం, జనాభా డివిడెండ్, ఆర్థిక వ్యవస్థ యొక్క డిజిటలైజేషన్, డీకార్బనైజేషన్, నిర్ణయం, భారతదేశం యొక్క డిపెండబిలిటీ, నిర్ణయాత్మక నాయకత్వం, వైవిధ్యం, అభివృద్ధి మరియు డిమాండ్.

భారత్‌లో వెనక్కు తగ్గడానికి బలమైన న్యాయవ్యవస్థ ఉందని, రాబోయే దశాబ్దాలకు యువ జనాభా బలమైన శ్రామికశక్తిని అందిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌కు భారతదేశం ఆధారపడదగిన భాగస్వామిగా ఉండాలని మంత్రి గోయల్ నొక్కిచెప్పారు, ఎందుకంటే దేశం చేసే ప్రతి నిబద్ధతను నిలబెట్టుకుంటుంది. వేగవంతమైన వృద్ధిని కనబరుస్తున్న దేశం యొక్క డిమాండ్ సంభావ్యతపై కూడా ఆయన నొక్కిచెప్పారు మరియు ప్రతి సంవత్సరం పెరుగుతుంటారు. భారతదేశం మరియు ఇజ్రాయెల్ సహజ మిత్రులను పిలుస్తూ, భారతదేశం యొక్క అధిక డిమాండ్ పెరుగుదల కారణంగా ఇజ్రాయెల్ పెట్టుబడి పెట్టడానికి సాంకేతికత నుండి ఉపకరణాల వరకు అనేక కీలక రంగాలను కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ లో అగ్ని ప్రమాదం..

విశాఖపట్నం, ఫిబ్రవరి 11: విశాఖ ఉక్కు కర్మాగారంలో అగ్ని ప్రమాదం సంభవించింది. కోక్ ఓవెన్ బ్యాటరీ 2లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పని జరు గుతుండగా మంటలు చెలరేగటం తో.. అక్కడ పని చేస్తున్న కార్మికులు భయాందోళనకు గురయ్యారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు.

అయితే ప్రమాదం జరిగిన సమయంలో కార్మికులు అక్కడి నుంచి తప్పించుకోగా.. ఒకరికి గాయాలయ్యాయి. దీంతో వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు.

ఆలయానికి మాజీ సర్పంచ్ రూ.1.51లక్షల విరాళం

గండిపేట, ఫిబ్రవరి 11: గండిపేట మండలం లోని కిస్మత్ పూర్ గ్రామంలో నూతనంగా శ్రీ కృష్ణ దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ దేవాలయ నిర్మాణా నికి వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూపనగేష్ యాదవ్ లక్ష యాభై ఒక్క వేయి రూపాయలు డొనేషన్ చేయడం జరిగింది. విరాళాన్ని టెంపుల్ నిర్మాణ నిర్వాహకులకు అందజేశారు.

ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాల్సిందే- కలెక్టర్ లక్ష్మీశ

అమరావతి, ఫిబ్రవరి 11:దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూ భద్రమైన సమాజం దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు (జనవరి 16-ఫిబ్రవరి 15) సందర్భంగా ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం-ఈట్ స్ట్రీట్ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, అధికారులు తదితరులతో కలిసి రహదారి భద్రత వాకథాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాకథాన్ బెంజ్ సర్కిల్ వరకు సాగింది.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సాకారానికి రహదారి భద్రత కూడా అత్యంత ముఖ్యమని, యువతతో పాటు ప్రతిఒక్కరూ రహదారులను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరముందన్నారు. గతేడాది ఒక్క ఎన్‌టీఆర్ జిల్లాలోనే రోడ్డు ప్రమాదాల వల్ల 400మందికి పైగా మరణించారంటే మన రహదారుల భద్రతపై ప్రతిఒక్కరూ ఆలోచించాల్సిన అవసరముందన్నారు. కేవలం వాహనాలను నడిపేవారు మాత్రమే కాకుండా దాదాపు 50శాతం మరణాలు పాదచారులకు సంబంధించినవేనని వివరించారు .మనం రహదారులను సురక్షితంగా ఉపయోగించుకుంటే మనల్ని చూసి మిగిలిన వారూ అదే దారిలో పయనిస్తారన్నారు. లైసెన్సు లేకుండా, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం సరికాదని.. మన భద్రత కోసమే వాటిని తప్పనిసరిగా ఉపయోగించాలనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇంతగా అవగాహన కల్పిస్తున్నా బాధ్యత మరిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను కూడా వేగవంతం చేస్తున్నామని.. రహదారి భద్రత దిశగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగమవుతున్న వివిధ శాఖల అధికారులు, ఎన్‌జీవోలు, ప్రైవేటు సంస్థలకు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

ఇంటి నుంచి ఎంత భద్రంగా బయటికి వచ్చామో అంతే భద్రంగా ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలంటే ప్రతిఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర అన్నారు. రహదారి భద్రతకు ఇంజనీరింగ్ పరంగా వివిధ చర్యలు తీసుకుంటున్నామని.. వీటికి తోడు ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ధ్యానచంద్ర కోరారు.

డీటీసీ ఎ.మోహన్ మాట్లాడుతూ.. ప్రమాదం జరిగాక బాధపడేకంటే, జరక్కుండా జాగ్రత్తపడటం అత్యుత్తమమని, రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రవాణా, రహదారులు-భవనాలు, పోలీస్, ట్రాఫిక్ తదితర విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడు రహదారి భద్రతా కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాదచారులు కూడా ఎక్కడపడితే అక్కడ రోడ్డును దాటకుంటా ట్రాఫిక్ సూచనలు పాటించాలని సూచించారు. ఇప్పుడు నేర్చుకున్న విషయాలను జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని డీటీసీ మోహన్ అన్నారు.

ఈకార్యక్రమంలో డీటీసీ ఎ.మోహన్, ఏపీఎన్‌జీజీవో నేతలు కేవీ శివారెడ్డి, ఎ.విద్యాసాగర్, రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం.రాజుబాబుతో పాటు డీఎంహెచ్‌వో డా.ఎం. సుహాసిని, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.కొల్లేటి రమేష్, ఆర్‌టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎ.ఉదయ శివప్రసాద్, వై.నాగేశ్వరరావు, కె.శివరామగౌడ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పీబీ సిద్ధార్థ, కేబీఎన్, శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల, ఎన్ఆర్ఆర్-సీవీఆర్ డిగ్రీ కళాశాల తదితర విద్యాసంస్థల విద్యార్థులు, రవాణా శాఖ అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

రాజస్థాన్‌లో భారత్-ఈజిప్ట్ జాయింట్ స్పెషల్ ఫోర్సెస్ సైక్లోన్-III ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:జాయింట్ స్పెషల్ ఫోర్సెస్ ఎక్సర్‌సైజ్ సైక్లోన్ 3వ ఎడిషన్ నిన్న రాజస్థాన్‌లోని మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ప్రారంభమైంది. వ్యాయామం 10వ తేదీ నుండి 23 ఫిబ్రవరి 2025 వరకు నిర్వహించబడుతోంది. ఎక్సర్‌సైజ్ సైక్లోన్ అనేది భారతదేశం మరియు ఈజిప్టులో ప్రత్యామ్నాయంగా నిర్వహించబడే వార్షిక కార్యక్రమం. ఇదే వ్యాయామం యొక్క చివరి ఎడిషన్ జనవరి 2024లో ఈజిప్టులో నిర్వహించబడింది.

25 మంది సిబ్బందితో కూడిన భారత బృందంలో రెండు స్పెషల్ ఫోర్సెస్ బెటాలియన్‌ల నుండి దళాలు ప్రాతినిధ్యం వహిస్తాయి. 25 మంది సిబ్బందితో కూడిన ఈజిప్ట్ బృందం ప్రత్యేక దళాల బృందం మరియు ఈజిప్షియన్ ప్రత్యేక దళాల టాస్క్ ఫోర్స్ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తుంది.

వ్యాయామం సైక్లోన్ యొక్క లక్ష్యం పరస్పర చర్య, ఉమ్మడి మరియు ప్రత్యేక కార్యాచరణ వ్యూహాల పరస్పర మార్పిడి ద్వారా రెండు దేశాల మధ్య సైనిక సంబంధాలను ప్రోత్సహించడం. వ్యాయామం అధిక స్థాయి శారీరక దృఢత్వం, ఉమ్మడి ప్రణాళిక మరియు ఉమ్మడి వ్యూహాత్మక కసరత్తులపై దృష్టి పెడుతుంది.

వ్యాయామం సమయంలో రిహార్సల్ చేయాల్సిన కసరత్తులు/అంశంలో అధునాతన ప్రత్యేక దళాల నైపుణ్యాలు మరియు ప్రస్తుత కార్యావరణ సమూనా ప్రకారం అనేక ఇతర వ్యూహాలు, పద్ధతులు మరియు విధానాలు ఉంటాయి.ఎడారి/సెమి ఎడారి భూభాగంలో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల కోసం వ్యూహాత్మక కసరత్తులను రిహార్సల్ చేయడానికి మరియు ధృవీకరించడానికి 48 గంటల సుదీర్ఘ ధ్రువీకరణ వ్యాయామంతో ఈ వ్యాయామం ముగుస్తుంది. ఈ వ్యాయామంలో స్వదేశీ సైనిక పరికరాల ప్రదర్శన మరియు ఈజిప్టు వైపు రక్షణ తయారీ పరిశ్రమ యొక్క అవలోకనం కూడా ఉంటాయి.

వ్యాయామం సైక్లోన్ రెండు వైపులా వ్యూహాలు, పద్ధతులు మరియు వ్యూహాత్మక కార్యకలాపాలను నిర్వహించే విధానాలలో వారి ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ వ్యాయామం ఇరు పక్షాల సైనికుల మధ్య బోనోమీ మరియు స్నేహభావాన్ని పెంపొందించడానికి కూడా దోహదపడుతుంది.

బడ్జెట్‌పై మంత్రి పయ్యావులు కసరత్తు

-24న అసెంబ్లీలో ఎపి బడ్జెట్
-శాఖల వారీగా భేటీలు..
-కేటాయింపులపై మంతనాలు
-నిధుల వేటకు భారీగా చర్చలు

అమరావతి, ఫిబ్రవరి 11:ఏపీ బడ్జెట్ పై పయ్యావుల ఫోకస్ చేశారు. ఈ నెల 24 న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో బడ్జెట్ రూపకల్పనపై ముమ్మర కసరత్తు మొదలైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంత్రులు, ఉన్నతాధికారులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. నేటి నుంచి ఇరిగేషన్, ఎక్సైజ్, మైనింగ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలకు చెందిన మంత్రులు, ఆయా శాఖల కార్యదర్శులతో మంత్రి పయ్యావుల ప్రీ-బడ్జెటరీ సమావేశాలు నిర్వహిస్తున్నారు.

తమ శాఖలకు కావాల్సిన నిధులు, ప్రవేశపెట్టనున్న పథకాలను సమీక్షల్లో మంత్రి పయ్యావులకు వివరించారు ఆయా శాఖల మంత్రులు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాల్సిందిగా పయ్యావులను కోరారు ఇరిగేషన్ మంత్రి నిమ్మల. ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టులకు నిధులు విడుదల చేసే దిశగా ఆలోచిస్తామన్నారు పయ్యావుల

కేశవ్. అటు ఫ్రీ బస్సుకు నిధులు పెట్టే ఛాన్స్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక అమ్మ ఒడికి నిధులు కేటాయించాల్సి ఉంది.. ఎన్టీఆర్ రైతు భరోసాకు సైతం ఇచ్చే నిధులపై కసరత్తు చేస్తున్నారు ఆర్థిక మంత్రి.

మెహర్ బాబా పోటీ-II పూర్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: ఎంఈఓఅ-ఎఎ యొక్క రెండవ వెర్షన్‌ను నడుపుతోంది. ఈ పోటీని 06 ఏప్రిల్ 22న గౌరవనీయమైన రక్షా మంత్రి "విమానాల నిర్వహణ ఉపరితలాలపై విదేశీ వస్తువులను గుర్తించేందుకు స్వార్మ్ డ్రోన్ ఆధారిత వ్యవస్థ" అనే థీమ్‌తో ప్రారంభించారు. ఇది 29 జూలై 24న ముగిసింది.

ప్రారంభ 129 మంది దరఖాస్తుదారులలో నలుగురు, నామినేట్ చేయబడిన నిపుణుల కమిటీ ద్వారా కఠినమైన మదింపుల తర్వాత ఫైనలిస్టులుగా షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు. ఇది ఎంఈ మరియు పౌర సంస్థల నుండి డొమైన్ నిపుణులను కలిగి ఉంది. ఈ పోటీ నాలుగు దశల్లో జరిగింది, ఇందులో చివరి దశ జూలై 24న నిర్వహించబడింది. అంచనా ఆధారంగా పూణెలోని అయాన్ అటానమస్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు గ్రేటర్ నోయిడాలోని ఫ్లీట్ ఆర్ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ వరుసగా విజేత మరియు మొదటి రన్నరప్‌గా ప్రకటించబడ్డాయి.

ఎంఈ దాని వినూత్న చొరవ మెహర్ బాబా కాంపిటీషన్ ద్వారా మానవరహిత మరియు స్వయంప్రతిపత్త వైమానిక వాహనాల టర్ఫ్‌లో సముచిత సాంకేతిక అభివృద్ధిని చేపడుతోంది. భారతీయ పరిశ్రమ, విద్యాసంస్థలు మరియు వినియోగదారులకు ఉమ్మడి ప్లాట్‌ఫారమ్‌లను అందించడం ద్వారా మధ్య అంతరాన్ని తగ్గించడంలో ముందుంది.

పోటీ విజయవంతంగా ఒక బలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించింది, దీని ఫలితంగా సాయుధ దళాలతో సహా వివిధ పరిశ్రమల నుండి గత మూడు సంవత్సరాలలో వెయ్యి కంటే ఎక్కువ కోర్ల ఆర్డర్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆర్థిక విజయం ఎంబిసి-II పోటీతత్వానికి నిదర్శనం మాత్రమే కాదు, డ్రోన్ రంగంలో గణనీయమైన వృద్ధికి సంభావ్యతను కూడా నొక్కి చెబుతుంది. వేలకొద్దీ వ్యక్తులకు ఉపాధి కల్పించడం, ప్రధానంగా కళాశాలలు మరియు విద్యాసంస్థల నుండి తాజా గ్రాడ్యుయేట్లు సాధించడం కూడా అంతే మెచ్చుకోదగిన విజయం. ఈ పోటీ జంఎ సాంకేతికతలో భవిష్యత్ పురోగతికి మార్గనిర్దేశం చేస్తుంది మరియు ప్రపంచ వేదికపై భారతదేశ స్థానాన్ని బలోపేతం చేస్తుంది.

ప్రస్తుత ప్రపంచ భద్రతా దృశ్యం వినూత్న విధానాలు & బలమైన భాగస్వామ్యాలను కోరుతోంది: రక్షణ మంత్రుల సదస్సులో శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఆధునిక వ్యవస్థల సహ-అభివృద్ధి మరియు సహ-ఉత్పత్తిలో భారతదేశంతో చేరాలని ప్రపంచ సమాజాన్ని ప్రోత్సహించారు, ప్రస్తుత ప్రపంచ భద్రతా దృశ్యం వినూత్న విధానాలు ఉ బలమైన భాగస్వామ్యాలను కోరుతుందని నొక్కి చెప్పారు. ఫిబ్రవరి 11, 2025న కర్ణాటకలోని బెంగళూరులో 15వ ఏరో ఇండియాలో భాగంగా ఏర్పాటు చేసిన 'అంతర్జాతీయ రక్షణ మరియు గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ ((బ్రిడ్జ్) ద్వారా దృఢత్వాన్ని పెంపొందించడం' అనే రక్షణ మంత్రుల సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 1825 మంది డిఫెన్స్, 11 దేశాలకు చెందిన 162 మంది డిప్యూటీ మినిస్టర్లు పాల్గొన్నారు. మంత్రులు, 15 మంది శాశ్వత కార్యదర్శులు మరియు 17 మంది సర్వీస్ చీఫ్‌లు.

"పెరుగుతున్న సంఘర్షణలు, కొత్త పవర్ ప్లేలు, కొత్త పద్ధతులు ఉ ఆయుధీకరణ సాధనాలు, రాష్ట్రేతర వ్యక్తుల పాత్ర మరియు విఘాతం కలిగించే సాంకేతికతల ఆవిర్భావం ప్రపంచ క్రమాన్ని మరింత పెళుసుగా మార్చాయి. హైబ్రిడ్ వార్‌ఫేర్‌కు శాంతి సమయంలో కూడా కీలకమైన జాతీయ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకునే సామర్థ్యం ఉన్నందున సరిహద్దు భద్రత మరియు అంతర్గత భద్రత మధ్య వ్యత్యాసం మసకబారుతోంది. సైబర్‌స్పేస్ మరియు ఔటర్ స్పేస్ సార్వభౌమాధికారం యొక్క స్థిర నిర్వచనాన్ని సవాలు చేస్తున్నాయి" అని రక్షా మంత్రి అన్నారు.

అల్, క్వాంటం టెక్నాలజీలు, హైపర్‌సోనిక్ మరియు డైరెక్ట్ ఎనర్జీ వంటి విఘాతం కలిగించే సాంకేతికతలు యుద్ధం యొక్క స్వభావాన్ని మారుస్తున్నాయని, కొత్త ప్రమాదాలను సృష్టిస్తున్నాయని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ మార్పులు భవిష్యత్ యుద్ధంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, సవాళ్లను ఎదుర్కొనేందుకు అవసరమైన సామర్థ్యాలను బలవంతంగా తిరిగి అంచనా వేయాలని ఆయన నొక్కి చెప్పారు.బలహీనమైన స్థానం నుండి అంతర్జాతీయ ఆర్డర్ మరియు శాంతిని నిర్ధారించలేమని రక్షా మంత్రి ఎత్తి చూపారు మరియు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వం రక్షణ సామర్థ్యాలను మార్చడానికి ఎటువంటి రాయిని వదిలిపెట్టడం లేదు. ''మేము అనుకూలమైన విధాన పాలనను ఏర్పాటు చేసాము, ఇది ఆధునిక అత్యాధునిక భూమి, సముద్ర ఉ వాయు వ్యవస్థల యొక్క మొత్తం శ్రేణి యొక్క పెట్టుబడి మరియు ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఖీఉఆ మరియు రక్షణలో ఆవిష్కరణలకు భారతదేశం ప్రపంచ కేంద్రంగా ఆవిర్భవించడం మా సామర్థ్యాలు మరియు ఆకాంక్షలకు నిదర్శనం, "అని ఆయన అన్నారు.

భారతదేశం శక్తివంతమైన రక్షణ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని, ఇది ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద యునికార్న్‌లను కలిగి ఉందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అభివృద్ధి చెందుతున్న భారతీయ ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగాల ద్వారా అందించబడుతున్న సహకారం కోసం అసమానమైన అవకాశాలను ఆయన హైలైట్ చేశారు, దీనికి ముఖ్యమైన ఖీఉఆ బేస్ మరియు వ్యవస్థాపక స్ఫూర్తి మద్దతు ఉంది. "మా నైపుణ్యం బేస్ అధిక పోటీ ఖర్చులతో ఉత్పత్తి చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది. అత్యాధునిక రక్షణ పరికరాలు, హార్డ్‌వేర్, సేవలు మరియు సాంకేతికతను మా స్నేహితులు మరియు భాగస్వాములతో పంచుకోవడానికి భారతదేశం కట్టుబడి ఉంది, "అని ఆయన రక్షణ మంత్రులు మరియు ఇతర విదేశీ ప్రతినిధులతో అన్నారు.

ఆహ్వానము

జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్

డా॥ కె.వి. రమణ, ఐ.ఎ.ఎస్. (ర) గారి
74వ జన్మదినోత్సవ వేడుకలు

డా॥ కె.వి. రమణ, ఐ.ఎ.ఎస్ (ర) గారి ఆశీస్సులతో...
శ్

ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తున్న ఏరో ఇండియా 2025 సందర్భంగా రక్షణ కార్యదర్శి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:రక్షణ కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ సింగ్ ఫిబ్రవరి 11, 2025న బెంగళూరులో 15వ ఏరో ఇండియా సందర్భంగా హౌస్ ఆఫ్ లార్డ్స్, జఐ లార్డ్ వెర్నాన్ కోకర్‌తో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు. వారు కొనసాగుతున్న రక్షణ సహకారాన్ని, ముఖ్యంగా పారిశ్రామిక సహకారం మరియు సముద్రపు డొమైన్‌లో కొనసాగుతున్న నిశ్చితార్థాలను క్లుప్తంగా సమీక్షించారు. ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ మరియు ఏరో ఇంజన్లు వంటి కీలక సహకార రంగాలలో ప్రారంభించడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

అంతకుముందు, రక్షణ కార్యదర్శి లార్డ్ కోకర్ మరియు భారతదేశంలోని బ్రిటిష్ హైకమిషనర్ శ్రీమతి లిండీ కామెరూన్‌తో జఐ-ఇండియా బిజినెస్ కౌన్సిల్ రౌండ్‌టేబుల్ సమావేశానికి సహ అధ్యక్షత వహించారు. ఈ రౌండ్‌టేబుల్‌లో భారత ఉ జఐ రక్షణ సంస్థలు కొనసాగుతున్న మరియు భవిష్యత్ ఉమ్మడి ప్రాజెక్టులపై కలిసి పనిచేయడానికి గల అవకాశాలను చర్చించాయి. పెద్ద సంఖ్యలో జఐ రక్షణ పరిశ్రమలు రౌండ్‌టేబుల్‌కు హాజరైనప్పుడు, భారతీయ పరిశ్రమకు సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరర్స్ నాయకత్వం ప్రాతినిధ్యం వహించింది.

డిఫెన్స్ సెక్రటరీ ఇటలీ డిఫెన్స్ అండర్ సెక్రటరీ మిస్టర్ మాటియో పెరెగో డి క్రెమ్నాగోతో ద్వైపాక్షిక సమావేశాన్ని కూడా నిర్వహించారు. వారు రక్షణ సహకార కార్యక్రమాలను ఉ జఐ పెంపొందించుకోవడానికి మార్గాలు ఉ మార్గాల గురించి చర్చించారు, ఇందులో పెరిగిన సముద్ర మరియు వాయు మార్పిడి, మరియు భారతీయ ఉ ఇటాలియన్ కంపెనీలకు ఉమ్మడి ప్రాజెక్ట్ అవకాశాలు ఉన్నాయి.

ఇప్పుడు బ్రిటన్ వంతు - అక్రమవలసదారులు ఏరివేత షురూ

-ఇండియన్స్ మాల్స్, హోటల్స్, కార్ వాష్ లో తనిఖీలు
-ఇప్పటికే వందల మంది అరెస్ట్
-తొలిబృందం భారత్ కు పంపేందుకు గ్రీన్ సిగ్నల్
-అక్కడ ఇండియన్స్ లో అలజడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్ఫూర్తితో ఇప్పుడు బ్రిటన్ ప్రభుత్వం కూడా అక్రమ వలసదారుల ఏరివేత ప్రక్రియను మొదలుపెట్టింది. యూఎన్‌లో

మాదిరిగానే చట్టవిరుద్ధంగా నివసిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తూ వలసదారులను హడలెత్తిస్తోంది. 'యూకే వైడ్ బ్లిట్జ్' పేరుతో దేశవ్యాప్తంగా ఇమ్మిగ్రేషన్ అధికారులు సోదాలు చేపట్టారు. ముఖ్యంగా భారతీయ రెస్టరెంట్లు, నెయిల్ బార్‌లు, కన్వీనియన్స్ స్టోర్లు, కార్ వాష్ ఏరియాలను టార్గెట్ చేసి వందల మందిని అరెస్టు చేశారు. వారందర్ని త్వరలోనే ఇండియాకు పంపనున్నారు.

భారతీయ రెస్టారెంట్లే టార్గెట్..

తాజాగా నార్త్ ఇంగ్లాండ్‌లోని హంబర్‌సైడ్ ప్రాంతంలో ఉన్న ఒక భారతీయ రెస్టారెంట్‌లో ఇమ్మిగ్రేషన్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇక్కడ చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న ఏడుగురిని అరెస్టు చేశారు. మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు బ్రిటన్ హోం శాఖ ప్రకటించింది. సౌత్ లండన్‌లోని ఓ ఇండియన్ గ్రాసరీ వేర్‌హౌస్‌లో సోదా చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. గత నెలలో ఎక్కువగా రెస్టారెంట్లు, టేక్‌అవేలు, కేఫ్‌లతో పాటు ఆహారం, పానీయాలు పొగాకు పరిశ్రమలో జరిగాయని హోం ఆఫీస్ తెలిపింది. అలాగే అన్ని రంగాలలో పనిచేస్తున్న అక్రమ వలసదారులను గుర్తించేందుకు ఇమ్మిగ్రేషన్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొంది.

అక్రమ వలసలను ఉ పేక్షించం : యూకే ప్రభుత్వం

గతేడాది జూలైలో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచే అక్రమ వలసల ఏరివేతపై దృష్టిసారించింది. దేశంలో వలసలు విపరీతంగా పెరిగిపోయి అక్రమంగా పనిచేస్తున్న వారు ఎక్కువ అవుతున్నారని ఇటీవల బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్ట వ్యతిరేక వలసలు ముగింపు పలుకుతామని స్పష్టం చేశారు. బ్రిటన్ అధికారిక గణాంకాల ప్రకారం, ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు జనవరిలో రికార్డు స్థాయిలో 828 ప్రాంగణాలపై దాడులు చేసి చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న 609 మందిని అరెస్టు చేశాయి. జనవరితో పోలిస్తే ఫిబ్రవరిలో దాడులు 48 శాతం పెరిగాయి. అరెస్టుల సంఖ్య గత సంవత్సరం కంటే 73 శాతం పెరిగింది. ఇప్పటికే అక్రమ వలసలపై భారత్ కు ఇంగ్లండ్ ప్రభుత్వం సమాచారం ఇచ్చింది.. వీసా ముగిసిన ప్రతి ఒక్కర్ని పంపివేస్తామని ప్రకటించింది.

కేసీఆర్ జన్మదినం.. వృక్షార్చనకు మాజీ ఎంపీ సంతోష్ పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 11: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బర్త్ డే కు.. ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. కేసీఆర్ జన్మదినం సందర్భంగా మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వృక్షార్చన కార్యక్రమం జరుగనుంది.

ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కేటీఆర్ ఆవిష్కరించారు. ఈరోజు నందినగర్ నివాసంలో వృక్షార్చన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ చేశారు కేటీఆర్. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా వృక్షార్చన కార్యక్రమం చేయనున్నారు గ్రీన్ ఇండియా ఛాలంజ్ వ్యవస్థాపకులు, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని సంతోష్ పిలుపునిచ్చారు.

సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు

హైదరాబాద్, ఫిబ్రవరి 11:పతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు.

సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం, మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే.

ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో సమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు.

అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు.

వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు.

మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్ లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి.

ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు.

అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి ? అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం, అలాగే తెలంగాణ భవన్ లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

భారతదేశపు మొట్టమొదటి 5.5 జెన్ స్టెల్త్ ఎయిర్‌క్రాఫ్ట్ అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ యొక్క పూర్తి స్థాయి మోడల్ ప్రదర్శనలో ఉంది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ దేశంలోని రక్షణ ఖీడఆ పర్యావరణ వ్యవస్థ యొక్క వివిధ వాటాదారులను ఏకీకృతం చేసే ప్రయత్నంతో, 15వ ఎడిషన్ ఏరో ఇండియాలో 2025 ఫిబ్రవరి 10-14 మధ్య బెంగళూరులోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ యెలహంకలో పాల్గొంటోంది. ఇది దేశీయంగా అభివృద్ధి చేయబడిన అత్యాధునిక సాంకేతికతలు మరియు సిస్టమ్‌లు, అన్ని ఫార్మాట్‌లలో వర్కింగ్ మోడల్‌లు మరియు ఆవిష్కరణలను కలిగి ఉంటుంది, అంటే, ఇండోర్ పెవిలియన్, అవుట్‌డోర్ డిస్‌ప్లేలు, ఇండియా పెవిలియన్ మరియు ఫ్లయింగ్ డిస్‌ప్లే.

DRDO మొదటిసారిగా ఇండియా పెవిలియన్‌లో అత్యాధునిక ఫీచర్లతో కూడిన భారతదేశపు మొట్టమొదటి 5.5 జెన్ స్టెల్త్ ఎయిర్‌క్రాఫ్ట్ అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ పూర్తి స్థాయి మోడల్‌ను ప్రదర్శిస్తోంది. ఏరో ఇండియా 2025లోని ఈ పెవిలియన్ స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాలు మరియు ప్రపంచ వేదిక కోసం సిద్ధంగా ఉన్న అత్యాధునిక సాంకేతికతలను ప్రదర్శించడం ద్వారా మేక్-ఇన్-ఇండియా చొరవకు భారతదేశం యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది. పెవిలియన్ భారతదేశంలోని ప్రైవేట్ పరిశ్రమలు, డిఫెన్స్ పిఎస్‌యులు, స్టార్ట్-అప్‌లు మరియు డిఆర్‌డిఓ యొక్క ఉమ్మడి బలాన్ని ఉదహరిస్తుంది.

ఇది కాకుండా, ఈ పెవిలియన్‌ను సందర్శించే సందర్శకులు 16 ఇతర ఆఖీఆూ అభివృద్ధి చేసిన ఉత్పత్తులు మరియు ట్విన్ ఇంజిన్ డెక్ బేస్డ్ ఫైటర్ వంటి సాంకేతికతల నుండి అంతర్దృష్టిని పొందుతారు; LCA Mk-2 మోడల్; ఎయిర్ డ్రాపబుల్ కంటైనర్ -150; అధునాతన లైట్ వెయిట్ టార్పెడో; ఆఫ్టర్‌బర్నర్ లేకుండా కావేరీ డెరివేట్ ఏరో ఇంజిన్, నావల్ యాంటీ షిప్ మిస్సైల్ - మీడియం రేంజ్ మరియు అనేక ఇతర క్షిపణులు.

ఆహార కల్తీని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా అధ్యక్షతన న్యూఢిల్లీలో 'సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ క్రైమ్' అనే అంశంపై హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ నిత్యానంద రాయ్, శ్రీ బండి సంజయ్ కుమార్, కమిటీ సభ్యులు, కేంద్ర హోం శాఖ కార్యదర్శి, హోం మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో 'సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ క్రైమ్'కు సంబంధించిన పలు అంశాలపై కమిటీ చర్చించింది.

సమావేశాన్ని ఉద్దేశించి కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా మాట్లాడుతూ, ఇటీవలి సంవత్సరాలలో, భారతదేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాల విస్తరణ జరిగింది, ఇది సహజంగానే సైబర్ దాడుల సంఖ్య పెరగడానికి దారితీసింది. సైబర్‌స్పేస్‌ను భిన్నమైన కోణంలో చూసినప్పుడు, అది 'సాఫ్ట్‌వేర్,' 'సర్వీసెస్,' మరియు 'యూజర్‌ల' సంక్లిష్ట నెట్‌వర్క్‌ను ఏర్పరుస్తుంది. 'సాఫ్ట్‌వేర్,' 'సర్వీసులు' మరియు 'యూజర్‌ల' ద్వారా సైబర్ మోసాలను నియంత్రించే వరకు సైబర్‌స్పేస్ సమస్యలను పరిష్కరించడం అసాధ్యమని ఆయన నొక్కి చెప్పారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారతదేశాన్ని సైబర్-సురక్షిత దేశంగా మార్చేందుకు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనేక ముఖ్యమైన చర్యలు చేపట్టిందని శ్రీ షా పేర్కొన్నారు.

సైబర్ క్రైమ్ అన్ని భౌగోళిక సరిహద్దులను చెరిపివేసిందని శ్రీ అమిత్ షా అన్నారు. దీనికి పరిమితులు లేదా స్థిర రూపం లేనందున ఇది 'హద్దులేని' మరియు 'నిరాకార' నేరమని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దంలో భారతదేశం 'డిజిటల్ విప్లవం'ను చూసిందని ఆయన పేర్కొన్నారు. 'డిజిటల్ విప్లవం' పరిమాణం మరియు స్థాయిని అర్థం చేసుకోకుండా, సైబర్ డొమైన్‌లోని సవాళ్లను మనం ఎదుర్కోలేము.

నేడు దేశంలో 95 శాతం గ్రామాలు డిజిటల్‌తో అనుసంధానించబడ్డాయని, లక్ష గ్రామ పంచాయతీల్లో వైఫై హాట్‌స్పాట్‌లు ఉన్నాయని కేంద్ర హోంమంత్రి తెలిపారు. గత పదేళ్లలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 4.5 రెట్లు పెరిగింది. 2024లో జఖఎ ద్వారా మొత్తం ?17.221 లక్షల కోట్ల విలువైన 246 ట్రిలియన్ లావాదేవీలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. 2024లో ప్రపంచ డిజిటల్ లావాదేవీల్లో 48 శాతం భారతదేశంలోనే జరిగాయి. స్టార్టప్ ఎకోసిస్టమ్ పరంగా, భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశంగా అవతరించిందని ఆయన అన్నారు. 2023లో, స్థూల దేశీయోత్పత్తి (ఉఆఖ)కి డిజిటల్ ఆర్థిక వ్యవస్థ యొక్క సహకారం సుమారు ?32 లక్షల కోట్లు, అంటే 12 శాతం, దాదాపు 15 మిలియన్ల ఉద్యోగాలు సృష్టించబడ్డాయి.

ఈ రోజు భారతదేశం డిజిటల్ ల్యాండ్‌స్కేప్ పరంగా ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశంగా మారిందని శ్రీ అమిత్ షా అన్నారు. భారతదేశ మొత్తం ఆర్థిక వ్యవస్థకు డిజిటల్ ఎకానమీ 20 శాతం సహకారం అందిస్తుంది. సైబర్ క్రైమ్ కేసులు మరియు వారి ఎఫ్ఐఆర్‌లను జీరోగా నిర్ధారించడం హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ లక్ష్యం అని కూడా ఆయన పేర్కొన్నారు.

సైబర్ క్రైమ్‌ను ఎదుర్కోవడానికి, కన్వర్జెన్స్, కోఆర్డినేషన్, కమ్యూనికేషన్ మరియు కెపాసిటీ వంటి నాలుగు రకాల వ్యూహాలను అవలంబించామని కేంద్ర హోం మంత్రి తెలిపారు. వీటన్నింటినీ స్పష్టమైన లక్ష్యాలు, వ్యూహాత్మక విధానంతో అమలు చేస్తున్నారు. అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖలో అంతర్-మంత్రిత్వ శాఖ మరియు అంతర్-విభాగాల సమన్వయం బలోపేతం చేయబడిందని, అతుకులు లేని కమ్యూనికేషన్ మరియు సజావుగా సమాచార ప్రవాహాన్ని నిర్ధారిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ "కలినరీ, క్రాఫ్ట్స్ & క్లిక్స్ - మూడ్స్ & మ్యాజిక్" ఫెస్టివల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:హౌసింగ్ &అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ 2025 ఫిబ్రవరి 8 నుండి 23వ తేదీ వరకు రాష్ట్రపతి భవన్‌లోని అమృత్ ఉద్యాన్‌లో "కలినరీ, క్రాఫ్ట్స్ & క్లిక్స్ -మూడ్స్ & మ్యాజిక్" ఫెస్టివల్ ఆఫ్ స్ట్రీట్ ఫుడ్ ఉ హ్యాండిక్రాఫ్ట్‌ను నిర్వహిస్తోంది.

ఈ కార్యక్రమం భారతదేశం యొక్క విభిన్న వీధి ఆహారం మరియు హస్తకళను జరుపుకోవడం, భారతదేశం అంతటా స్వయం-సహాయ సమూహాలను అందించడం మరియు వీధి ఆహార విక్రేతలు, వారి పరిధిని మెరుగుపరచడానికి మరియు ప్రధాన స్రవంతి మార్కెట్‌లలో కలిసిపోవడానికి ఒక వేదిక.

స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ అనేది ప్రధాన హైలైట్, ఇది దేశవ్యాప్తంగా ఉన్న ప్రామాణికమైన రుచులను కలిగి ఉంది, మహిళా పారిశ్రామికవేత్తల నేతృత్వంలోని 40 ఆఉఉలతో పాటు, చేతితో తయారు చేసిన కళాఖండాలు, శిల్పకళా ఉత్పత్తులు మరియు సాంప్రదాయ రుచికరమైన వంటకాలను ప్రదర్శిస్తుంది.

పండుగకు సృజనాత్మక కోణాన్ని జోడిస్తూ, "కర్తవ్య పాత్ టు అమృత్ ఉద్యాన్'' ఫోటోగ్రఫీ కాంటెస్ట్ పాల్గొనేవారిని ఓఉనీల ద్వారా కర్తవ్య మార్గం నుండి అమృత్ ఉద్యాన వరకు విస్తరించి ఉన్న వ్యక్తుల యొక్క ఉత్సాహభరితమైన మనోభావాలు మరియు ఆనందకరమైన వ్యక్తీకరణలను, అలాగే అమృత్ ఉద్యాన్‌లోని పండుగ వాతావరణాన్ని సంగ్రహించడానికి ఆహ్వానిస్తోంది. భారతదేశ వైవిధ్యాన్ని చాటిచెప్పే ఎంపిక చేసిన ఛాయాచిత్రాలు కర్తవ్య మార్గంలో ప్రదర్శించబడతాయి. పోటీ ఫిబ్రవరి 8 నుండి 21 వరకు కొనసాగుతుంది మరియు ఫలితాలు 23 ఫిబ్రవరి, 2025న ప్రకటించబడతాయి.

స్వభావ స్వచ్ఛత మరియు సంస్కార్ స్వచ్ఛతను నిలబెట్టడానికి, ఈ పండుగ ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్‌ను ఉపయోగించకుండా జీరో-వేస్ట్ ఈవెంట్. ఎగ్జిబిటర్లు మరియు వీధి ఆహార విక్రేతలు ప్రత్యేకంగా బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారు. అదనంగా, పొడి చెత్తను రీసైక్లింగ్ కోసం పంపుతున్నారు, అయితే తడి చెత్తను ఈవెంట్ నుండి నేరుగా కంపోస్ట్ చేయడానికి పంపబడుతుంది.

సాంస్కృతిక వేడుకలకు అతీతంగా, ఈ పండుగ ఆర్థిక మరియు సామాజిక ప్రాముఖ్యతను కలిగి ఉంది, గౌరవనీయులైన ప్రధాన మంత్రి 'వోకల్ ఫర్ లోకల్' విజన్‌కు అనుగుణంగా మహిళా పారిశ్రామికవేత్తలు, అట్టడుగు కళాకారులు మరియు అనధికారిక వీధి వ్యాపారులకు సాధికారత కల్పిస్తుంది.

క్రిమినల్ కేసులున్నా..ప్రజాప్రతినిధులా?

-ఇలాంటి కేసులు ఉంటే ప్రభుత్వ ఉద్యోగమే రాదు..
-ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు?
-ఈ విషయంలో ఇసి కట్టుదిట్టంగా వ్యవహరించాలి
-సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతం పై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేత లు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూ డిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులున్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దే శంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాపానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధ ర్మాసనం స్పందిస్తూ? క్రిమినల్ కేసులుంటే ఉ ద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీ వ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్య లు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్న త పరిష్కారం ఆలోచించాలని సూచించింది. సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని రా ష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.

ఈనెల 13న మహబూబ్ కళాశాల ఆవరణలో 'యూత్ కన్వెన్షన్'

-మహబూబ్ కళాశాల నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షుడు పిఎల్.శ్రీనివాస్

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఈనెల 13న మహబూబ్ కళాశాలని స్వామి వివేకానంద ఆడిటోరియంలో 'యూత్ కన్వెన్షన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మహబూబ్ కళాశాల నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షుడు పిఎల్. శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాశాల ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్ తో కలసి ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద తొలి హైదరాబాద్ సందర్శనను గుర్తు చేసుకునేందుకు శ్రీ రామకృష్ణ మాధిన్‌తో కలిసి సమాజానికి, యువతకు ప్రత్యేక సందేశాన్ని అందించడానికి ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. స్వామి వివేకానంద ఫిబ్రవరి 13, 1893న మహబూబ్ కళాశాలలో అడుగుపెట్టి, ఆ అల్లకల్లోల రోజుల్లో హైదరాబాద్ పౌరులతో సంభాషించడానికి, ప్రపంచ మతాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి చికాగోకు బయలుదేరే ముందు, అక్కడ ఆయన హిందుత్వంపై అసాధారణ ప్రసంగం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొంటారని తెలిపారు. స్వామి ప్రభోదానందతో పాటు శ్రీ రామకృష్ణ మఠంలోని ఇతర సీనియర్ సన్యాసులు పాల్గొంటారని తెలిపారు.

అమీన్ పూర్ మున్సిపల్ పాస్టర్ కౌన్సిల్ కి రెండోసారి రెవరెండ్ డాక్టర్ దేవకృప ఫ్రాన్సిస్ బిషప్ ఏకగ్రీవంగా ఎన్నిక

హైదరాబాద్ ఫిబ్రవరి 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అమీన్ పూర్ మున్సిపల్ పాస్టర్ కౌన్సిల్ కి రెండోసారి రెవరెండ్ డాక్టర్ దేవకృప ఫ్రాన్సిస్ బిషప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు వారి కమిటీ నాయకులు కూడా ఈ సందర్భంగా ఎన్నికైనారు. అమీన్ పూర్ మున్సిపల్ పాస్టర్ కౌన్సిల్లోని దైవజనులకు ఈరోజు జనరల్ బాడీ మీటింగ్ జరిగినది. ఈ మీటింగ్ లో కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్టు దేవా కృప తెలిపారు.

రెవరెండ్ ఎలియా ఉపాదయక్షులుగా, రెవరెండ్ మహారాజు వర్కింగ్ ప్రెసిడెంట్ గా రెవరెండ్ జాషువా కార్యదర్శిగా, రెండు జడ్సన్ కోశాధికారి గా, డాన్స్ సెక్రటరీగా వీరితో పాటు అశోక్ రాజు జాయింట్ సీక్రెటరీ ,తో పాటు ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా బ్రదర్ సత్యనారాయణ, రెవరెండ్ రాజేష్ ,సిస్టర్ సంగీతమ్మ ఎన్నికైనారు. వీరిని గద్ద మైకేల్ గారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తనను రెండోసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కమిటీ వారందరికీ దేవ కృప హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు

బీజేపీలోకి ఇద్దరు కాంగ్రెస్ నేతలు జంప్

హైదరాబాద్, ఫిబ్రవరి 11:స్థానిక ఎన్నికల వేళ తెలంగాణలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎంపీ సీతారాం నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. కల్యాణ్ నాయక్ నేతృత్వంలో తాజాగా ఇద్దరు కాంగ్రెస్ నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఢిల్లీలోని తన నివాసంలో పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు.

బీజేపీలో చేరిన వారిలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ శ్రీనివాస్ నాయక్, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ ఉన్నారు. కష్టపడి పనిచేస్తే తప్పక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై కమలం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఇక రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అరుణ మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు పథకం తప్పితే, కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీ కూడా సరిగా అమలు కావడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇటీవల చేపట్టిన కులగణన తప్పులతడకగా ఉందని విమర్శించారు.

బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అరుణ జోస్యం చెప్పారు. కాగా, మాజీ ఎంపి సీతారాం నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ నేతృత్వంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ నేనావత్, రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

జూడెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ స్వీకరించిన ప్రభుత్వం-గోప్యత పాటించడం ఎందుకు?

-రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల తన నిబద్ధతను, నిజాయితీని నిరూపించుకోవాలి

-రాష్ట్రంలో రీ సర్వే చేయించాలి .. లెక్కలు సమగ్రంగా శాస్త్రీయంగా సేకరించాలి.

-కులాల వారిగా జనాభాను ప్రకటించాలి

- ప్రభుత్వాన్ని నిలదీసిన బిసి సంఘాల నేతలు

హైదరాబాద్ ఫిబ్రవరి 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్); జూడెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ స్వీకరించిన ప్రభుత్వం - గోప్యత పాటించడం ఎందుకు అని ప్రభుత్వాన్ని పలు నిలదీసిన బిసి సంఘాల నేతలు నిలదీశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన మంగళవారం సమావేశం కాచిగూడ లో జరిగినది. ఈ సమావేశానికి బిసి కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ స్కందర్భంగా డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన రావు మాట్లాడుతూ ఆదరాబాదరా నివేదికతో బీసీలకు మోసమేనాన్నారు తొలి దశ నుండి బీసీలకు స్థానిక ఎన్నికలలో 42% రిజర్వేషన్లు ఎగవేతకు ప్రభుత్వం రహస్య ఎజెండాను అమలు చేసిందని ఆరోపించారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ ,కర్ణాటక, ఉత్తరప్రదేశ్ మున్నగు అన్ని రాష్ట్రాల డెడికేటెడ్ కమిషన్లు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, ప్రధాన కార్యదర్శులకు నివేదికలు ఇచ్చాయి. ఆ సందర్భాలలోవారి కార్యాలయాల నుండి మీడియాకు సమగ్రంగా సమాచారం పంపించాయి.మరి మన రాష్ట్రంలో నివేదిక అంశం అంత గోప్యంగా ఉంచాల్సిన అవసరం ఏముందని మప్రశ్నించారు. ఈ నివేదిక సిఫార్సులు పాక్షికంగా గ్రామీణ, స్థానిక ఎన్నికలకే పరిమితమా? మొత్తం గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించినవా వెల్లడించాలని డిమాన్ చేశారు.

అనంతరం సమావేశానికి అధ్యక్షతన బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో, బీసీ రిజర్వేషన్లను నిర్ణయించటానికి ఏర్పాటైన భూసాని వెంకటేశ్వరరావు డెడికేటెడ్ కమిషన్ తన నివేదికను అత్యంత గోప్యంగా సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంత కుమారికి అందజేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. ఈ విషయాన్ని ప్రధాన కార్యదర్శి కార్యాలయం కూడా అధికారికంగా తెలియజేయకపోవడం విస్మయాన్ని కలిగిస్తున్నది. వెంటనే రిపోర్ట్ లో ఉన్న అంశాలు అన్నీ బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు.ప్రభుత్వం ఆమోదించిన అనంతరం వెలువరించడంలో అభ్యంతరం లేదు. అయితే నివేదిక స్వీకరించిన విషయం కూడా అధికారికంగాప్రభుత్వం ప్రకటించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నదన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని ప్రభుత్వంకు నిలబెట్టుకునే ఉద్దేశం లేనప్పుడు ఇంటింటి కుల సర్వే, హంగామా. సామాజిక న్యాయం ,రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతులో పట్టుకొని తిరగడం ఎందుకు? కులగణన చేసి, తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్ అని ఘనంగా ప్రకటించడం ఎందుకు ? ఇంతకన్నా యావత్ దేశాన్ని వచ్చి దగా, మోసం, తప్పు దోవ పట్టించటం మరొకటి ఉండదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల తన నిబద్ధతను, నిజాయితీని నిరూపించుకోవడానికి రాష్ట్రంలో రీ సర్వే చేయించాలి .లెక్కలు సమగ్రంగా శాస్త్రీయంగా సేకరించాలి.కులాల వారిగా జనాభాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాంటి సంపూర్ణమైన గణాంకాలు సమాచారంతో, డెడికేటెడ్ కమిషన్ తిరిగి తన అధ్యయనంను నిబద్ధతగా కొనసాగించాలి. అలా బీసీలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

కాంగ్రెస్‌తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

-మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్, ఫిబ్రవరి 11: (నేటినిజం ప్రతినిధి) త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు.

మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో బోధనా, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమాశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.

పట్టభద్రుల సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా వారి సమస్యలు పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అసవరం మనందరిపై ఉందన్నారు. ఒక అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి అల్పోర్స్ విద్యాసంస్థల అధిపతిగా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.

నిరుద్యోగులకు అండగా ఉండేందుకే రాజకీయాల్లోకి నరేందర్ రెడ్డి

పట్టభద్రుల సమస్యల పరిష్కారంతో పాటు నిరుద్యోగులకు అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి వస్తున్నట్ట వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా పోరాడుతానని, నిరుద్యోగ పట్టభద్రులకు సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పట్టభద్రులకు న్యాయం చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల పాలనలో తీరని అన్యాయం తలపెట్టారని ఆయన విమర్శించారు.బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని ఆయన ఆరోపించారు.

ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, సిరిగినేని కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి13న న్యూ ఢిల్లీలో రెవల్యూషన్ ఇండెక్స్ నివేదికను విడుదల చేయనున్న రాష్ట్ర మంత్రి ప్రొఫెసర్. ఎస్.పి. సింగ్ బఘేల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:భారత దేశంలో గ్రామీణ స్థానిక స్వపరిపాలనను మరింత బలోపేతం చేసేందుకు, రాష్ట్ర మంత్రి, పంచాయితీ రాజ్ ఉ మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ, ప్రొఫెసర్. పా. ఖ. సింగ్ బఘేల్ 13 ఫిబ్రవరి, 2025న, న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ (.ఎఎఖ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)లో సమగ్ర డెవల్యూషన్ ఇండెక్స్ నివేదికను విడుదల చేస్తారు. "రాష్ట్రాల్లోని పంచాయతీలకు అధికార వికేంద్రీకరణ స్థితి - 2024 సూచిక ఆధారిత ర్యాంకింగ్" పేరుతో ఈ నివేదిక పంచాయితీ రాజ్ సంస్థల (ఖఖీఎలు) సాధికారత దిశగా భారతదేశ ప్రయాణంలో ఒక మైలురాయిని సూచిస్తుంది మరియు 73వ రాజ్యాంగ సవరణ యొక్క "స్థానిక స్వపరిపాలన" దృక్పథాన్ని సాకారం చేస్తుంది. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్ మరియు మంత్రిత్వ శాఖలోని ఇతర సీనియర్ అధికారులు మరియు న్యూఢిల్లీలోని ఐఐపిఎ అధ్యాపకులు హాజరుకానున్నారు.

మా పోరాటం ఆగదు.. రేవంత్ ప్రభుత్వానికి హరీష్‌రావు మాస్ వార్నింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 11: రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కోసం తాము నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. ఇవాళ(మంగళవారం) సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించారు. కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు.

అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖిలో చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధర లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సన్‌ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర (ఓఖ) కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్ రావు స్పష్టం చేశారు.

ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలని అన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కేసీఆర్ దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్‌రావు గుర్తు చేశారు.

వీఐపీల భద్రత కోసం ఏ పి ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి, ఫిబ్రవరి 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్రంలో వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా వారి కోసం బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హోం శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే 10 టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్‌గా మార్చాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది.10 టయోటా ఫార్యునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ ఫ్యాబ్రికేషన్ కోసం రూ. 9.20 కోట్లు కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు ముఖ్యులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వీఐపీలకు రక్షణగా ఈ వాహనాలు వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.రాష్ట్రంలో నిత్యం ఎక్కడో అక్కడ.. ఎప్పుడో అప్పుడు వీఐపీలు పర్యటిస్తున్నారు. అదీకాక.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు రాష్ట్రానికి తరలి వస్తున్నారు. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వంలోని పెద్దలు సైతం తరచు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు.

కుంభమేళాలో పాల్గొన్న ముఖేశ్ అంబానీ కుటుంబం!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: మహా కుంభమేళాలో పాల్గొనేందుకు రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ తన కుటుంబంతో కలిసి ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. ముఖేశ్ అంబానీతో పాటు ఆయన తల్లి కోకిలా బెన్, కుమారులు అనంత్ ఆకాశ్ అంబానీ, ఆకాశ్ సతీమణి శ్లోకా మెహతా, వారి ఇద్దరు కుమారులు పృథ్వి, వేదా వెరసి అంబానీ కుటుంబానికి చెందిన నాలుగు తరాల వ్యక్తులు కుంభమేళాలో పాల్గొన్నారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ వారు అరైల్ ఘాట్ వద్ద పుణ్యస్నానానికి వెళ్లారు.

కొకిలా బెన్ వెంట ఆమె ఇద్దరు కుమార్తెలు కూడా ఉన్నారు

ఇదిలా ఉంటే కుంభమేళాలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రిలయన్స్ ఫౌండేషన్ 'తీర్థయాత్ర సేవ' పేరిట పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే భక్తులకు పోషకాహారం, అత్యవసర వైద్య సేవలు, రవాణా సదుపాయాలు, కనెక్టివిటీ వంటి సేవలను అందుబాటులోకి తెచ్చింది.

కుంభమేళా యాత్రికుల కోసం రిలయన్స్ ఫౌండేషన్ మొత్తం ఎనిమిది కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పోషకాహారం, పరిశుభ్రమైన నీరు అందించేందుకు 'అన్న సేవ', భక్తుల ఆరోగ్యం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే వైద్య సేవలు, ఓపీడీలు, డెంటల్ కేర్ సదుపాయాలు, మహిళలకు ఉచిత శానిటరీ నాప్‌కిన్లు అందిస్తోంది. ప్రయాగ్‌రాజ్ నుంచి త్రివేణి సంగమం వరకూ ప్రయాణికులను తరలించేందుకు విద్యుత్ వాహనాలు, గోల్ఫ్ కార్టులను అందుబాటులో ఉంచింది. ఇక పుణ్యస్నానాల సమయంలో భక్తుల భద్రత కోసం లైఫ్ జాకెట్స్ కూడా అందిస్తోంది. యాత్ర సమయంలో భక్తులు సేద తీరేందుకు కాంపా ఆశ్రమాలను ఏర్పాటు చేసింది. యాత్రికులకు ఎల్లవేళలా మెరుగైన ఫోన్ సేవలు అందుబాటులో ఉండేలా అదనపు 4జీ, 5జీ బీటీఎస్‌లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రస్తుతమున్న సదుపాయాలను మరింత మెరుగు పరిచింది. కీలక ప్రాంతాల్లో మొబైల్ టవర్లు, చిన్న సెల్ స్టేషన్లను కూడా నెలకొల్పింది.

ఇక భద్రతా విధుల్లో ఉన్న పోలీసు బలగాల కోసం రిలయన్స్ వాటర్ బూత్‌లు ఏర్పాటు చేసింది. సిబ్బంది విధులకు అవసరమైన బారికేడ్లు, నిఘా కోసం వినియోగించే వాచ్ టవర్లను కూడా అందించింది. దీంతో పాటు స్థానిక ఆధ్యాత్మిక సంస్థలైన శారదాపీఠ్ మఠ్ ట్రస్ట్, శ్రీ శంకరాచార్య ఉత్సవ్ సేవాలయ ఫౌండేషన్, నిరంజనీ అఖాడాలతో కలిసి పలు ఇతర సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోంది.

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికలకు న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ నామినేషన్

కరీంనగర్ ఫిబ్రవరి 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్)బి;కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్, నిజాంబాద్,అదిలాబాద్, కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ నామినేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి పోటాపోటీలో బరిలో నిలిచారు. ఈసందర్భంగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా గ్రాడ్యుయేట్స్ కు మరియు టీచర్స్ కు విజ్ఞప్తి చేస్తూ ప్రతి ఒక్కరూ అమూల్యమైన ఓటును విద్యార్థుల పక్షాన టీచర్ల పక్షాన పోరాడే తత్వం గల , హక్కులను సాధించే విధంగా దశ దిశల ముందుకెళ్లే తనకు వేసి గెలిపించాలని కోరారు. ఘనతగల ఢిల్లీ వరకు గొంతు విప్పే ప్రజల పక్షాన పోరాడే మేధావి వర్గానికి చెందిన, అత్యుత్తమ స్థాయిలో విద్యను అభ్యసించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ గారికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ కి మరియు టీచర్స్ కి పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.

మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నాము

-మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేసే వారిపై మండిపడ్డ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి, ఫిబ్రవరి 11 (ఎక్స్ ప్రెస్ న్యూ): మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మద్య కాలంలో మద్యం విషయంలో వైఎస్ జగన్ ఏమీ చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు. తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు.గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు.

తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి వస్తాయని భయపడుతున్నారని చెప్పారు.ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు.

రాజ్యాంగాన్ని గడపగడపకు చేర్చడమే బహుజన సేన ఎజెండా

- జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 11:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతి గడపకు రాజ్యాంగం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఇంటికి చేర్చాలనే లక్ష్యంగా వారి ఆర్గనైజేషన్ పనిచేస్తుందని, భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రజలు తెలుసుకోవడం కోసం, రాజ్యాంగం కల్పించిన హక్కులు వినియోగించుకొని బాధ్యతలు నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి ఆవేదనను వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ కమిటీ, డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు అహర్నిశలు శ్రమించి దేశ ప్రజలకు రక్షణ కవచంగా భారత రాజ్యాంగాన్ని అందించారనే విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తూ నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులని, దేశ అభివృద్ధిలో యువకుల పాత్ర కీలకమైందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపకులు అశోక్, అంజయ్య, శ్రీనివాసరావు, ప్రధాన ఉపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ, గుడిసె మనోజ్ కుమార్, కిషోర్ మూలే, లక్కే సాగర్, జింక శ్రీనివాస్, గుడిసె అరుణ్, జింక శ్రీకాంత్, ముద్రకోల గణేష్, బండి రంజిత్, బండి శ్రీకాంత్, నేదూరి రాజు, అలువాల రాము, నేదూరి శ్రీకాంత్, షోయబ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

భక్త కన్నప్ప నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్

హైదరాబాద్, ఫిబ్రవరి 11:హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రాన్ని అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల పై మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ మూవీని ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కన్నప్ప టీం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచేసింది.

మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా కన్నప్ప నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ చేతుల మీద ఈ పాటను విడుదల చేశారు. బెంగుళూరులోని శ్రీ శ్రీ రవిశంకర్ గారి ఆశ్రమంలో మోహన్ బాబు, మంచు విష్ణు, దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్, కన్నడ డిస్ట్రిబ్యూటర్ రాక్‌లైన్ వెంకటేశ్, నటి సుమలత, భారతి విష్ణువర్ధన్, సంగీత దర్శకుడు స్టీఫెన్ దేవస్సీ, నటుడు అర్పిత్ రాంకా, రామజోగయ్య శాస్త్రితో సహా కన్నప్ప బృందం సమక్షంలో ఈ పాటను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ గురూజీ కన్నప్ప చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

'శివా శివా శంకరా' అంటూ సాగే ఈ పాటను విజయ్ ప్రకాష్ ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ ఆహ్లాదకరమైన బాణీకి? రామజోగయ్య శాస్త్రి సాహిత్యం మరింత అందాన్ని తీసుకొచ్చింది. ఇక ప్రభుదేవా కొరియోగ్రఫీ పాటను మరింత అర్థవంతంగా మార్చింది. ఇక హిందీలో ఈ పాటను జావేద్ అలీ పాడగా? శేఖర్ అస్తిత్వ సాహిత్యాన్ని అందించారు.

ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్, శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లకు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, బ్రహ్మానందం వంటి హేమాహేమీలు నటిస్తున్నారు. తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 25న కన్నప్ప చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేయనున్నారు.

యాదాద్రిలో రోడ్డు ప్రమాదం- టీచర్ తల పైనుంచి వెళ్లిన లారీ

మోత్కూర్ ఫిబ్రవరి 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని గల చౌళ్ల రామారం గ్రామ శివారులో మంగళవారం బొడ్డుగూడెం టోల్ గేట్ వద్ద లారీ ఢీకొట్టడంతో మహిళా టీచర్ మృతి చెందింది. జబీనా అనే మహిళ మోత్కూర్ మండలంలోని దాచారం ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా సేవలందిస్తున్నారు. స్కూటీపై టీచర్ వెళ్తుండగా లారీ ఢీకొట్టి అనంతరం ఆమె తల పైనుంచి పోవడంతో నుజ్జు నుజ్జుగా మారింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జబీనా మేడమ్ పిల్లలను ఎంతో మంచిగా చూసుకునేవారని దాచారం గ్రామస్థులు స్మరించుకుంటున్నారు. బడి పిల్లలకు మంచిగా విద్యాబుద్ధులు నేర్పించారని గామస్థులు నెమరువేసుకుంటున్నారు. ఆమె మృతిపట్ల దాచారం గ్రామస్థులు సంతాపం తెలపడంతో ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. రోడ్డు నిర్మాణ పనులలో జాప్యం జరుగుతుండడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఫైళ్ల పెండింగ్‌పై బాబు సీరియస్ .. రెడ్ టేపీజంపై సీఎం గరం గరం

-ఆర్థికేతర ఫైళ్లు అస్సలు ఆగకూడదు
-అధికారులతో సమీక్షలో సీరియస్ వార్నింగ్
-ఆర్థికపరమైన అంశాలపై చర్చ
-ఆరు నెలలు, ఏడాది పెండింగ్ ఎందుకు
-క్లియర్ కాకుండా ఎందుకు ఆగిపోతున్నాయి
-సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపాలి
-అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి, ఫిబ్రవరి 11:సంపద సృష్టించి పేదలకు పంచాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సచివాలయంలో నేడు మంత్రులు , కార్యదర్శులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి అన్నారు. అలాగే పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం. నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది. ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి. వచ్చిన సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. ఇదేదో కొంతమందిని ఎత్తిచూపడం కాదు.. వ్యవస్థ మెరుగుపడాలి. రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు అంగీకరించలేదు. మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉండేది. ఒకట్రెండు కాదు.. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికారమిచ్చారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం. స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి. అప్పులు కూడా తీర్చాల్సిన అవసరముంది. వనరులవే.. అధికారులూ వాళ్లే.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలి అని చంద్రబాబు అన్నారు.

రెడ్ టేపీజంపై ఆగ్రహం ..

పేరుకు పోతున్న ఫైల్లు , రెడ్ టేపీజం పై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఫైళ్ల క్లియరెన్సులో మంత్రులు, అధికారులు వేగం పెరగాలని, ఆర్థికేతర ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదని, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సు ప్రక్రియ వేగవంతం చేయాలని, వివిధ శాఖల్లో ఈ-ఆఫీసు ఫైళ్ల క్లియరెన్సు జరుగుతున్న క్రమం పై ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైళ్లు ఎక్కడికక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలని సీఎం సూచించారు. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకు ఉంచుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని, మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్యమవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈవో దినేష్ కుమార్ వివరణ ఇచ్చారు.

కాగా గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు.

ఈనెల 22న హెమటాలజీలో పురోగతిపై సమావేశం

-యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ హెమటాలజిస్ట్ డా.గణేష్ జైశేత్వర్

హైదరాబాద్ ఫిబ్రవరి 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);; ఈనెల 22, 23 తేదీల్లో రక్త శాస్త్రం(హెమటాలజీ)లో పురోగతిపై సదస్సును హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ హెమటాలజిస్ట్, హెమటో-ఆంకాలజిస్ట్, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ గణేష్ జైశేత్వర్ తెలిపారు. మంగళవారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్త రుగ్మతలతో పోరాడుతున్న ప్రతి రోగికి ప్రపంచ స్థాయి సంరక్షణను అందిస్తూ ఈ ఆవిష్కరణలలో తాము ముందంజలో ఉన్నామన్నారు. బ్లడ్ డిజార్డర్స్, బ్లడ్ క్యాన్సర్ నివారణకు నూతన ఆవిష్కరణ తీసుకువచ్చేందుకు 'డెక్కన్ హెమటో లింక్ 2.0 -2025' పేరిట ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. 200 పైగా జాతీయ, 10 పైగా అంతర్జాతీయ నిపుణులతో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ రక్త టికిల్, ఎసెన్షియల్ హెమటాలజీ, అడ్వాన్స్‌డ్ హెమటో-ఆంకాలజీ, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌పై అత్యాధునిక చర్చలను తీసుకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమం లుకేమియా, లింఫోమా, తలసేమియా, అప్లాస్టిక్ అనీమియా, హిమోఫిలియా వంటి ప్రాణాంతక పరిస్థితులను నయం చేయడంలో కీలకం అన్నారు. శాస్త్రీయ పురోగతితో ఒకప్పుడు నయం చేయలేని వ్యాధులను అత్యంత సునాయాసంగా నయం చేయగలదన్నారు. ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ప్రెసిషన్ మెడిసిన్, అధునాతన స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్‌లతో 2025లో హెమటాలజీ భవిష్యత్తు గతంలో కంటే మెరుగ్గా కనిపిస్తోందన్నారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్ ఇప్పుడు డయాగ్నస్టిక్స్‌లో విప్లవాత్మక మార్పులు చేస్తున్నాయన్నారు.

మల్లికార్జున స్వామి సేవలో బీఆరెస్ నేత 'చెల్మెడ'

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 11:(నేటినిజం ప్రతినిధి): భీమారం మండలంలోని మన్నెగూడం, వెంకట్రావుపేట గ్రామాలలో మంగళవారం మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, రవీందర్ రావు, భూమేశ్ గౌడ్, అజిత్ రావు, నెల్లూట్ల ప్రభాకర్, మకిలిదాస్, ఆదిరెడ్డి, రఫీ, దేశవేణికృష్ణ, గంగాధర్, వెంకటేష్, రాకేష్, బొడ్డు మల్లేశం, మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

లక్ష్మీ దేవమ్మ సేవలు మరువలేనివి

- పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ నార గొని

హైదరాబాద్ ఫిబ్రవరి 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మాజీమంత్రి మాజీ సి డబ్ల్యూ సి సభ్యురాలు లక్ష్మీదేవమ్మ సేవలు మరువలేనివి అని పొలిటికల్ జస్టిస్ చైర్మన్ నారగోని అన్నారు కీర్తిశేషులు లక్ష్మీదేవి గారి 15వ వర్ధంతి సందర్భంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ మరియు పలు సంఘాల ఆధ్వర్యంలో లిబర్టీ ప్లాజా బషీర్బాగ్ నందు జరిగిన కార్యక్రమంలో లక్ష్మీదేవి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో నిస్వార్థ సేవలు అందించి నీతికి నిజాయితీకి మారుపేరుగా లక్ష్మీదేవి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలిపారు? ఈ సందర్భంగా సామాజికవేత్త శ్రీ గొల్లపల్లి దయానంద్ మాట్లాడుతూ లక్ష్మీదేవి పేరు మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ పథకాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు

సర్పంచ్ మరియు వార్డ్ నెంబర్ ఎలక్షన్ నియమ నిబద్ధలను అనుగుణంగా నిర్వహించాలి- కలెక్టర్

కామారెడ్డి, ఫిబ్రవరి 11: (నేటి నిజం ప్రతినిధి): గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం ఎల్లారెడ్డి, మధ్యాహ్నం బాన్సువాడ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల మొదటి దశ నిర్వహణ తీరుతెన్నులపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాల్సి ఉంటుందని, ఎన్నికల నియమ నిబంధనల మేరకు స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యమవుతుందని అన్నారు. శిక్షణ తరగతుల్లో వివరించిన ప్రతీ అంశాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని, ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన హ్యాండ్ బుక్ ను తప్పనిసరిగా చదువుకుని ఎన్నికల మార్గదర్శకాల మేరకు నజావుగా ఎన్నికలు నిర్వహించాలని అన్నారు . ఏమైనా సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాల యాన్ని ముందుగానే ఎంపిక చేసు కుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణ ంగా రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించా రు.నామినేషన్లు, స్క్రూటినీ, అప్పీలు వంటివాటికోసం సమయ పాలనను పక్కాగా పాటించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షరమాల క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని అభ్యర్థి పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణ కు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటి అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. వెంటదివెంట రోజువారీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రా లను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో ఆర్డీఓ ప్రభాకర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, మాస్టర్ ట్రైనర్స్ నాగరాజు, సురేందర్, శ్రీనివాస్ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు, ఎంపీ డీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సమగ్ర ఆరోగ్య విద్య కార్యక్రమం కోసం ప్రచారం చేస్తోన్న భారతదేశ యునెస్కో చైర్ ప్రతినిధి

హైదరాబాద్: 2047 నాటికి వికసిత్ భారత్ దార్శనికతను సాధించాలంటే భవిష్యత్ తరాల ఆరోగ్యం మరియు శ్రేయస్సు పట్ల జాతీయ నిబద్ధత అవసరం. వ్యాధులను నివారించడం ద్వారా మన ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడం మన అత్యున్నత ప్రాధాన్యతలలో ఒకటిగా ఉండాలి.గ్లోబల్ హెల్త్ ఉ ఎడ్యుకేషన్ కోసం భారతదేశ యునెస్కో చైర్ ప్రతినిధి డాక్టర్ రాహుల్ మెహ్రో, తెలంగాణపై దృష్టి సారించిన వెబ్‌నార్ సందర్భంగా పాఠశాలల్లో ఆరోగ్య విద్యను ఒక ప్రధాన అంశంగా ప్రవేశపెట్టడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "ఆరోగ్య విద్యలో శారీరక, మానసిక మరియు సామాజిక ఆరోగ్య ప్రవర్తనలను మెరుగుపరచడంపై తరగతులు ఉండాలి; ఆరోగ్య జ్ఞానం మాత్రమే కాదు" అని ఆయన నొక్కి చెప్పారు. పిల్లలు పాఠశాలలో నేర్చుకునే ఆరోగ్యకరమైన అలవాట్లను వారి జీవితాంతం అనుసరిస్తారన్నారు. తరంగ్ హెల్త్ అలయన్స్ మరియు ఫిజీహో (విద్య, పర్యావరణం, ఆరోగ్యం ఉ వ్యవసాయంపై భారతీయ జర్నలిస్టుల ఫోరం) నిర్వహించిన ఈ సెషన్ పాఠశాలల్లో ఆరోగ్య విద్య యొక్క ఆవశ్యకతను వెల్లడించింది. ఈ విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఆరోగ్య సెమినార్లు నిర్వహించాల్సిన అవసరాన్ని కూడా ఇది తెలిపింది.జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం (ఔఅఈ)లో "శారీరక విద్య ఉ శ్రేయస్సు" తప్పనిసరి అంశంగా చేర్చబడినప్పటికీ, ఇది శారీరక శ్రమ/క్రీడలు మరియు యోగాను మాత్రమే కవర్ చేస్తుందని డాక్టర్ మెహ్రో ఎత్తి చూపారు. పిల్లలు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను అభివృద్ధి చేయడంలో తల్లిదండ్రుల కీలక పాత్రను కూడా నొక్కి చెప్పారు. "జీవితాంతం ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడంలో తల్లిదండ్రులు ముఖ్యమైన భాగస్వాములు" అని డాక్టర్ మెహ్రో అన్నారు.తెలంగాణ తమ ఆరోగ్య కార్యక్రమాలలో గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్, రక్తహీనత, కౌమార దశ మానసిక ఆరోగ్యం మరియు కొన్ని అంటు వ్యాధులు వంటి సవాళ్లు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. సమగ్ర పాఠశాల ఆరోగ్య కార్యక్రమాన్ని అభివృద్ధి చేయాలని తెలంగాణ రాఅఇఖీకి డాక్టర్ మెహ్రో పిలుపునిచ్చారు.

వైసీపీలో ఏదో జరుగుతోంది..

అమరావతి, ఫిబ్రవరి 11: వైసీపీలో ఏదో జరుగుతోంది.. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు ఆ పార్టీని వీడగా.. ఇప్పుడు స్వయంగా ఆ పార్టీ అధినేతే కొందరికి చెక్ పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారట. ఇప్పుడిదే అంశంపై ఏపీ పొలిటిక్స్‌లో.. ముఖ్యంగా వైసీపీలో హాట్ హాట్ డిస్కషన్ నడుస్తోంది. ఇంతకీ జగన్ రెడ్డి పార్టీలో ఏం జరుగుతోంది. ఎవరిని పంపించేందుకు పొగ పెడుతు న్నారు. ఎవరి రాక కోసం ఎవరిని బలి చేసే ప్రయత్నం జరుగుతోంది. ఫ్యాన్ పార్టీలో.. ఓవైపు కొన్ని రెక్కలు తమంతట తాము విడిపోతుంటే.. మరోవైపు.. ఉన్న రెక్కలను సైతం ఊడగొట్టే ప్రయత్నాలను చేస్తున్నారట ఆ పార్టీ అధినేత. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న పార్టీ నేతలు.. ఇవేం పనులు అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారట. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే.

ఈ ఎన్నికల్లో పంక పార్టీ కేవలం 11 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఇక టీడీపీ నేతృత్వంలోని కూటమి పార్టీలు భారీ సీట్లతో జయకేతనం ఎగురవేశాయి. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఇక అప్పటి నుంచి వైసీపీ పతనం స్టార్ట్ అయ్యింది. ఆ పార్టీకి ఇక భవిష్యత్ లేదని భావించిన పలువురు ముఖ్య నేతలు.. వైసీపీని వీడారు. మరికొందరు వీడే ప్లాన్స్ చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, తాజా రాజ్యసభ సభ్యులు సైతం జగన్‌కు గుడ్ బై చెప్పి.. తలోదారి చూసుకు న్నారు. ఫలితంగా క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి బలమైన నాయకుల కొరత ఏర్పడింది. ఇలాంటి క్రమంలో వైసీపీలో ఓ ట్విస్ట్ చోటు చేసుకుంది. సాధారణంగా ఉన్న బలాన్ని కాపాడుకోవడంతో పాటు.. కొత్త బలాన్ని తెచ్చుకోవడం కోసం ఏ పార్టీ అయినా.. ఏ రాజకీయ నాయకుడైనా ప్రయత్నిస్తారు. కానీ, వైసీపీలో మాత్రం సీన్ రివర్స్ అవుతోందట. అందుకే ఈ వినయంలో పెద్ద చర్చనీయాంశమైంది.ఇంతకాలం నేతలు తమ పొలిటికల్ కెరీర్ కోసం వైసీపీని వీడుతూ వస్తుండగా.. ఇప్పుడు వైసీపీ అధినేతే స్వయంగా కొందరిని పంపించే ప్రయత్నాలు చేస్తున్నారట. మాజీ మంత్రి రోజాను పార్టీ నుంచే సాగనంపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది.

ఎమ్మెల్సీగా గెలిపించండి..కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 11:(నేటినిజం ప్రతినిధి): : కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని కరీంనగర్ అదిలాబాద్- నిజామాబాద్- మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి పూటుకూరి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో

పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.

ఈనందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఎమ్మెల్యే ప్రచారంలో భాగంగా తాను ఉమ్మడి నాలుగు జిల్లాలలో పర్యటించడం జరిగిందని, చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని, తన పర్యటనలో వచ్చిన సమస్యలు ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటన్నిటి పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

పట్టభద్రులకు ప్రశ్నించే గొంతులు అవసరం లేదని, సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న నాయకులు కావాలని వెల్లడించారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనకు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను యువత ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే నిరుద్యోగ యువతకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చి వారికి భరోసా కల్పించారని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు.

క్రెడిట్ అవేర్‌నెస్తో 50 మిలియన్ల మందికి ప్రయోజనం- ఇది భారత్‌లో అతిపెద్ద

ఉచిత క్రెడిట్ అవగాహన- పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నవీన్ కుక్రేజా

హైదరాబాద్, ఫిబ్రవరి 11: భారతదేశంలో అతిపెద్ద డిజిటల్ కన్స్యూమర్ క్రెడిట్ మార్కెట్‌ప్లేస్ పైసాబజార్ ఉచిత క్రెడిట్ స్కోర్ సర్వీస్ ద్వారా యాభై మిలియన్లకు పైగా వినియోగదారులు ప్రయోజనం పొందారని పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నవీన్ కుక్రేజా తెలిపారు. ఇది భారతదేశంలో అతిపెద్ద ఉచిత క్రెడిట్ అవగాహన కార్యక్రమంగా నిలిచిందన్నారు. గత దశాబ్ద కాలంగా క్రెడిట్ అవగాహనను పెంపొందించడం, ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం పైసాబజార్ చేస్తున్న నిరంతర కృషికి నిదర్శనమన్నారు. 2017లో ప్రారంభించిన ఉచిత క్రెడిట్ స్కోర్ సర్వీస్ జీవితకాలం ఉచితంగా అందుబాటులో ఉంటుందన్నారు. ఏడు భాషల్లో పలు క్రెడిట్ బ్యూరోల నుంచి స్కోర్‌ను పొందే అవకాశాన్ని వినియోగదారులకు కల్పిస్తుందని తెలిపారు. క్రెడిట్ స్కోర్‌ను సులభంగా యాక్సెస్ చేయడం, ట్రాక్ చేయడం మాత్రమే కాకుండా, క్రెడిట్ హెల్త్‌ను మెరుగుపరచుకోవడానికి అవగాహన కల్పించడం కూడా కంపెనీ ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. మా అంచనా ప్రకారం.. భారతదేశంలో క్రెడిట్ స్కోర్ ఉన్న మొత్తం వినియోగదారుల్లో 16 శాతం మంది తమ ఉచిత క్రెడిట్ స్కోర్‌ను పైసాబజార్ ద్వారా తనిఖీ చేసుకున్నారన్నారు. మా క్రెడిట్ స్కోర్ ఉత్పత్తి విస్తృత స్థాయికి చేరడం గర్వంగా ఉందన్నారు. వినియోగదారుల అవసరాలను గుర్తించి వాటిని తీర్చేందుకు నిరంతరం పని చేస్